గురు వారం
21-12-2023
సంపుటి - 08,
సంచిక - 412
పేజీలు - 4
వెల రూ. 5/-
Telangana
Andhra Pradesh

CEO & Editor : G. PRUDHVIRAJ

RNI NO: TELTEL/2016/73311

www.samasamajam.in

సమ సమాజం

SAMA SAMAJAM TELUGU DAILY

తెలుగు వార్త పత్రిక

❍ Published From Hyderabad Circulated by Hyderabad, Rangareddy, Nalgonda, Warangal, Medak, Karimnagar, Kammam, Vishakapatnam, Vijayawada, Ongole

## తెలంగాణ రాష్ట్ర అప్పులపై కాంగ్రెస్ ప్రభుత్వం

# శ్వేతపత్రం విడుదల

## ఆస్తులు కూడా పెంచాం : బీఆర్ఎస్

- ఎఫ్ఆర్బీఎం రుణాలు రూ.3,89,673
- రాష్ట్ర మ్మెత్తం రుణాలు రూ. 6,71,757 కోట్లు
- ఎస్పీవీల రుణ బకాయిలు రూ.95,462 కోట్లు
- ప్రభుత్వ హామీ లేని రుణాలు రూ.59,414 కోట్లు
- ప్రభుత్వమే చెల్లించే ఎస్పీవీల రుణాలు రూ.1,85,029
- రాష్ట్ర మ్మెత్తం రుణాలు రూ. 6,71,757 కోట్లు
- బడ్జెట్‌కు, వాస్తవ వ్యయానికి మధ్య 20 శాతం అంతరం
- రెవెన్యూ రాబడిలో 34 శాతానికి పెరిగిన రుణ చెల్లింపుల భారం
- రెవెన్యూ రాబడిలో ఉద్యోగుల జీతాలకు 35 శాతం వ్యయం
- రోజూ వేస్ అండ్ మీన్స్‌పై ఆధారపడాల్సిన దుస్థితి
- 2014లో మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణ,
- రాష్ట్ర ఆర్థికపరిస్థితిపై శ్వేతపత్రాన్ని విడుదలచేసిన డిప్యూటీ సీఎం
- పలువురు మృతికి సభ సంతాపం తెలిపిన శాసనసభ
- ప్రభుత్వ నోట్‌పై ప్రిపేర్‌కు టైమ్ కావాలన్న విపక్షాలు



**హైదరాబాద్, డిసెంబర్ 20 (సమ సమాజం):** నాలుగు రోజుల విరామం అనంతరం శాసనసభ సమావేశాలు ఈరోజు తిరిగి ప్రారంభమయ్యాయి. సభ మొదలవ్వగానే స్పీకర్ పార్టీల శాసనసభాపక్ష నేతలను ప్రకటించారు. ఎంఐఎం శాసనసభా పక్ష నేతగా అక్బరుద్దీన్, సీపీఐ శాసనసభా పక్ష నేతగా కూనంనేని సాంబశివరావులను ప్రకటించారు. అనంతరం ఇటీవల మరణించిన మాజీ ఎమ్మెల్యేలకు శాసనసభ సంతాపం ప్రకటించింది.అనంతరం రాష్ట్ర ఆర్థికపరిస్థితిపై శ్వేతపత్రాన్ని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విడుదల చేశారు. 2023-24 అంచనాల ప్రకారం రాష్ట్ర రుణం రూ.3,89,673 కోట్లు రాష్ట్ర ఆర్థికపరిస్థితిపై శ్వేతపత్రాన్ని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విడుదల చేశారు. ఈ శ్వేతపత్రం 42 పేజీల ఉంది. రాష్ట్ర ప్రభుత్వం మ్మెత్తం అప్పులు రూ. 6,71,757 కోట్లు ఉన్నాయి. 2014 -15 నాటికి రాష్ట్ర రుణం రూ.72,658 కోట్లుగా చూపించారు. 2014-15 నుంచి 2022-23 మధ్య కాలంలో సగటున 24.5 శాతం అప్పు పెరిగింది. 2015-16లో రాష్ట్ర రుణ, జీఎస్డీపీ 15 .7 శాతంతో దేశంలోనే అత్యల్పంగా ఉన్నది. 2023-24 అంచనాల ప్రకారం రాష్ట్ర రుణం రూ.3,89,673 కోట్లుగా ఉంది.అసెంబ్లీ సమావేశాలు అరగంటపాటు వాయిదా తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు అరగంట పాటు వాయిదా పడ్డాయి.రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రంను భట్టి విడుదల చేశారు. 42 పేజీల శ్వేతపత్రంను డిప్యూటీ సీఎం భట్టి విడుదల చేశారు. 42 పేజీల పుస్తకం ఇచ్చి ఇప్పుడు మాట్లాడాలి అంటే ఎలా? అని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. నివేదికను చదివే సమయం కూడా మాకు ఇవ్వలేదని మండిపడ్డారు. ముందు రోజే డాక్యుమెంట్ ఇచ్చి ఉంటే బాగుండేదని చెప్పారు. ప్రభుత్వం ఇచ్చే సమాధానం సంతృప్తి కలిగించకపోతే నిరసన చేసే అవకాశం ఉందన్నారు. సభను హుందాగా నడిపేందుకు బీఆర్ఎస్ పూర్తిగా సహకరిస్తుందని హామీ ఇచ్చారు. ప్రజలందరూ అభివృద్ధి చెందాలని తెలంగాణ సాధించుకున్నామని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. దశాబ్దకాలం పాలించిన గత ప్రభుత్వం వనరులన్నీ అనుకున్న లక్ష్యాలకు అనుగుణంగా ఉపయోగించలేదన్నారు. రోజువారీ ఖర్చులకు కూడా ఓడీ ద్వారా డబ్బులు తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఉందని వెల్లడించారు. ఇలాంటి పరిస్థితి రావడాన్ని తాను దురదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. దశాబ్దకాలంలో జరిగినటువంటి ఆర్థిక తప్పిదాలను ప్రజలకు తెలియాలని పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రం విడుదలపై బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్‌రావు, ఎంఐఎం శాసనసభాపక్ష నేత అక్బరుద్దీన్ ఒవైసీ, సీపీఐ శాసనసభాపక్ష నేత కూనంనేని సాంబశివరావు అభ్యంతరం వ్యక్తంచేశారు. 42 పేజీల పుస్తకం ఇచ్చి రెండు నిమిషాల్లోనే చర్చ మొదలుపెడితే ఎలా మాట్లాడాలని ప్రశ్నించారు. ముందురోజే నోట్ ఇస్తే తాము ఏం మాట్లాడాలో ప్రిపేర్ అయ్యేందుకు అవకాశం ఉండేదని అన్నారు. నోట్ చదివేందుకు కనీసం ఒక గంట టీ బ్రేక్ అయినా ఇవ్వాలని అక్బరుద్దీన్ ఒవైసీ కోరారు. నోట్ ప్రిపేర్ అయ్యేందుకు రేపటి వరకు సమయం ఇస్తే బాగుంటుందని కూనంనేని అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో సభ్యులు తామిచ్చిన నోట్‌పై ప్రిపేర్ అయ్యేందుకు టీ బ్రేక్‌కు అనుమతిస్తే తమకు ఎలాంటి అభ్యంతరం లేదని రాష్ట్ర శాసనసభా వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబు చెప్పారు. దాంతో స్పీకర్ టీ బ్రేక్ ప్రకటిస్తూ సభను అరగంట వాయిదా వేశారు.

## చేనేత స్టాళ్లు, మగ్గాలు దర్శించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

- తయారీ, విక్రయాలపై ఆయా సంఘాలలతో ముఖాముఖి
- చేనేత కార్మికులతొ మాట్లాడిన రాష్ట్రపతి
- పట్టు చీరల అమ్మకాలకు ప్రచారం కల్పించండి
- పోచంపల్లి పట్టు చీరలకు బ్రాండ్ కల్పించాలని రాష్ట్రపతికి విజ్ఞప్తి



**యాదాద్రి భువనగిరి, డిసెంబర్ 20 (సమ సమాజం):** రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఐదు రోజుల పాటు తెలంగాణలో పర్యటించనున్నారు. బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లిలో పర్యటించారు. అక్కడ శ్రీరంజన్ వీవ్స్ ను సందర్శించి మగ్గం నేయడం, స్పిన్నింగ్, రీలింగ్ తదితర ప్రక్రియలను పరిశీలించారు. స్థానికంగా ఓ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన చేనేత స్టాళు ,, మగ్గాలు దర్శించారు. అనంతరం చేనేత ఇక్కత్ వస్త్రాల తయారీ, విక్రయాలపై ఆయా సంఘాలలతో ముఖాముఖిలో పాల్గొని

3వ పేజీలో...

## కేంద్రం ప్రజాస్వామ్యం గొంతు నొక్కుతోంది

- సస్పెన్షన్ వేటుపై విపక్ష ఎంపీల నిరసన
- ప్రజాస్వామ్యం గొంతు నొక్కేస్తున్నారు
- ఎంపీల సస్పెన్షన్‌పై సోనియాగాంధీ మండిపాటు



**న్యూఢిల్లీ, డిసెంబర్ 20 (సమ సమాజం):** 141 మంది విపక్ష ఎంపీల సస్పెన్షన్?ను నిరసిస్తూ ఇండియా కూటమి నేతలు పార్లమెంట్?లోని గాంధీ విగ్రహం వద్ద ఆందోళన చేపట్టారు. 'సేవ్ డెమోక్రసీ' అని రాసి ఉన్న ప్లకార్డులు ప్రదర్శించారు. బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ఈ నిరసనలో పాల్గొన్నారు.

3వ పేజీలో...

## యుద్ధాన్ని త్వరగా ముగించాలి

- నెతన్యాహుకు ప్రధాని మోదీ సూచన
- ఇజ్రాయెల్, హమాస్ మధ్య యుద్ధంపై ప్రధాని వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ, డిసెంబర్ 20 (సమ సమాజం):** ఇజ్రాయెల్, హమాస్ మధ్య జరుగుతున్న యుద్ధానికి అతి త్వరగా శాంతియుత మార్గంలో ముగింపు పలకాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. బందీలను దౌత్యపరమైన చర్చల ద్వారా విడిపించుకోవాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. గాజా ప్రజలకు మరింతగా మానవతా సాయం అందాలని ఆకాంక్షించారు. ఈ మేరకు ప్రధాని మోదీకి మంగళవారం ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు ఫోన్ చేశారు. ఈ సందర్భంగా

3వ పేజీలో...

## తప్పుల తడకగా ఆర్థిక శ్వేతపత్రం

### వాస్తవాల వక్రీకరణ కోణమే శ్వేతపత్రంలో కనిపిస్తుంది



- పత్యర్థులపై ఇది రాజకీయ దాడి
- ప్రజలు, ప్రగతి అనే కోణం శ్వేతపత్రంలో లేదు
- గత ప్రభుత్వాన్ని బద్నాం చేసే ధోరణి
- సువిశాలమైన ప్రగతి దారులను బీఆర్ఎస్ నిర్మించింది
- శ్వేతపత్రం తీరుపై హరీశ్‌రావు మండిపాటు

**హైదరాబాద్, డిసెంబర్ 20 (సమ సమాజం):** రాజకీయ కారణాల రీత్యా కాంగ్రెస్ నాయకులు ఒప్పుకున్నా.. ఒప్పుకోకపోయినా.. తెలంగాణ రాష్ట్రం ఆర్థికంగా బలపడటానికి బీఆర్ఎస్ ప్రభుత్వం బలమైన పునాదులు వేసిందని హరీశ్‌రావు

3వ పేజీలో...

## హరీష్ రావును తండ్రీకొడుకులు వాడుకుని వదిలేస్తారు

### రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యలపై దుమారం

### 50కోట్లు ఇచ్చి పిసిసి చీఫ్ పదవి కొనుక్కోలేదని హరీష్ కౌంటర్



**హైదరాబాద్, డిసెంబర్ 20 (సమ సమాజం):** హరీష్ రావుకు గంట సమయం ఇచ్చినా ఇంకా తృప్తిగా లేదు. అబద్దాలు చెప్పడంలో హరీష్ రావుకు మేనమామ కేసీఆర్ పోలికలు వచ్చాయి. నాకు మంత్రి పదవి రాదని హరీష్ రావు అన్నారు. అది మా అధిష్టానం చూసుకుంటుంది. హరీష్ రావు... నువ్వు ఎంత కష్టపడ్డా నిన్ను సీఎం చేయరు. నీకు అక్కడ న్యాయం జరగదు. నిన్ను తండ్రీకొడుకులు

3వ పేజీలో...

## ఆర్థిక ప్రగతిపై ఆస్తుల జాబితా విడుదల చేసిన బీఆర్ఎస్

### కేసీఆర్ హయాంలో సృష్టించిన అభివృద్ధిపై డాక్యుమెంట్



**హైదరాబాద్, డిసెంబర్ 20 (సమ సమాజం):** రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై బీఆర్ఎస్ ఒక డాక్యుమెంట్‌ను విడుదల చేసింది. కేసీఆర్ పాలనలో రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయిందని ప్రజలకు చెప్పాలని కాంగ్రెస్ ప్రభుత్వం కుయుక్తులకు చెక్ పెట్టే ఉద్దేశ్యంతో ఈ డాక్యుమెంట్‌ను రిలీజ్ చేసింది. ఇందులో కేసీఆర్ హయాంలో సృష్టించిన ఆస్తుల జాబితాను వెల్లడించింది. అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ప్రజలకు వివరించేందుకు అటు ప్రభుత్వం, ఇటు ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ సిద్ధమయ్యాయి. కేసీఆర్ పాలనలో రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయిందని ప్రజలకు చెప్పాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తోంది. ఈ మేరకు ఇవాళ అసెంబ్లీలో శ్వేతపత్రం విడుదల చేసింది. ప్రభుత్వ శ్వేతపత్రానికి ధీటుగా కౌంటర్ ఇవ్వాలని బీఆర్ఎస్ సిద్ధమైంది. ఈ క్రమంలోనే ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయడానికి ముందే.. బీఆర్ఎస్ ఈ డాక్యుమెంట్‌ను విడుదల చేసింది. తొమ్మిదిన్నరేండ్ల కేసీఆర్ పాలనలో రాష్ట్రం అప్పుల కుప్పగా మారిందని సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ నేతలు ఎన్నికల ప్రచారం నుంచీ ఆరోపిస్తున్న సంగతి తెలిసిందే. తర్వాత కూడా పలుమార్లు ఇదే విషయాన్ని చెప్పారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రం విడుదల చేస్తామని ఈ నెల 8న మంత్రి శ్రీధర్‌బాబు ప్రకటించారు. శ్వేతపత్రం తయారీకి సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసినట్టు తెలిసింది. ఇందులో దాదాపు 20 మంది

3వ పేజీలో...

# భారత్ జోడో యాత్ర రెండవ దశకు ప్రణాళిక

### తూర్పు,పశ్చిమ భారత్ ప్రాంతాల వైపుగా యాత్ర!!

### ప్రణాళికలు సిద్ధం చేస్తున్న కాంగ్రెస్



**న్యూఢిల్లీ, డిసెంబర్ 20 (సమ సమాజం):** లోక్‌సభ ఎన్నికలకు ముందు 2024 జనవరి మొదటి వారం తర్వాత ఎప్పుడైనా భారత్ జోడో యాత్ర రెండవ దశను ప్రారంభించాలని కాంగ్రెస్ పరిశీలిస్తోందని సమాచారం. అయితే, భారత్ జోడో యాత్ర 2.0 రాహుల్ గాంధీ నేతృత్వంలో కొనసాగనుంది. అయితే, 2024 లోక్ సభ ఎన్నికల ముందు తూర్పు భారత్ ప్రాంతాల నుంచి పశ్చిమ ప్రాంతాల వరకు కూడా భారత్ జోడో యాత్ర వంటి ర్యాలీని నిర్వహిస్తామని కాంగ్రెస్ నేత తెలిపారు. ఈ యాత్ర కోసం రెండు మార్గాలను కాంగ్రెస్ అన్వేషిస్తుంది. ఈశాన్య రాష్ట్రాల నుంచి ప్రారంభమై.. ఉత్తరప్రదేశ్, బీహార్, మహారాష్ట్రల మీదుగా కొనసాగుతుందని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చెప్పారు.ఇక, సార్వత్రిక ఎన్నికలకు మరి కొంత సమయం మాత్రమే ఉండటంతో ప్రతిపక్ష పార్టీల నుంచి ప్రముఖులను సైతం ఈ యాత్రలో భాగం చేసేందుకు కాంగ్రెస్ చూస్తుంది. ఈ యాత్ర మొదటి విడతలో మాదిరిగానే ప్రతి రోజు రాహుల్ గాంధీ ప్రసంగించే బహిరంగ సభలపై ప్లాన్ చేస్తున్నారు. రేపటి నుంచి జరగనున్న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో భారత్ జోడోయాత్రపై చర్చించి ఆమోదించే అవకాశం ఉంది. తూర్పు నుంచి పశ్చిమ వరకు ర్యాలీ నిర్వహించాలని కూడా ఓ ప్రతిపాదన ఉంది. అందుకు సంబంధించిన రోడ్ మ్యాప్ ను కాంగ్రెస్ రూపొందిస్తుంది. లోక్ సభ ఎన్నికలకు ముందే ఈ ర్యాలీ ఉంటుంది. భారత్ జోడో యాత్రను రాజకీయాలకు అతీతంగా నిర్వహించేందుకు ప్లాన్ చేస్తున్నారు. దీని ద్వారా దేశ సామరస్యతను పెంపొందిస్తున్నామని కాంగ్రెస్ సీనియర్ నేత చెప్పారు.అయితే, 2022 సెప్టెంబర్ 7వ తేదీన తమిళనాడులోని కన్యాకుమారి నుంచి రాహుల్ గాంధీ తొలి విడత భారత్ జోడోయాత్ర ప్రారంభమై 2023 జనవరి 28లో జమ్మూకాశ్మీర్‌లోని శ్రీనగర్‌లో ముగిసింది. సుమారు 4 వేల 80 కిలోమీటర్ల దూరం ఆయన కాలి నడకన ప్రయాణం చేశారు. ఇది 12 రాష్ట్రాల్లోని 75 జిల్లాల గుండా కొనసాగింది. 126 రోజులలో కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు సుధీర్ఘంగా రాహుల్ గాంధీ పాదయాత్ర చేశాడు. అయితే, ప్రస్తుతం దేశంలో నెలకొన్న ద్రవ్యోల్బణం, నిరుద్యోగం లాంటి సమస్యలనూ జోడోయాత్రలో కాంగ్రెస్ లేవనెత్తబోతుంది. ఈ యాత్రలో అధికార బీజేపీ విభజన రాజకీయాలకు వ్యతిరేకంగా భారతదేశాన్ని ఏకం చేయడం కోసం కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతుందని రాహుల్ గాంధీ అన్నారు. దేశంలో నిరుద్యోగం, అసమానత వంటి ఇతర సామాజిక-ఆర్థిక సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# జవహర్ నవోదయలో ఆరోగతరగతి ప్రవేశ పరీక్ష హాల్ టికెట్లు విడుదల




**న్యూఢిల్లీ, డిసెంబర్ 20 (సమ సమాజం):** జవహర్ నవోదయ విద్యాలయాల్లో 2024-25 విద్యా సంవత్సరానికి గానూ ఆరో తరగతి ప్రవేశ పరీక్ష హాల్ టికెట్లు విడుదలయ్యాయి. ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు అధికారిక వెబ్‌సైట్ నుంచి హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. దేశ వ్యాప్తంగా ఉన్న పలు పరీక్ష కేంద్రాల్లో జనవరి 20న ఎంపిక పరీక్ష 2024కు ఏర్పాట్లు చేస్తున్నారు. తెలుగు రాష్ట్రాలతో పాటు దేశంలోని ఇతర ప్రాంతాలకు చెందిన విద్యార్థులు కూడా ఈ ప్రవేశ పరీక్షకు హాజరుకానున్నారు. జేఎన్‌వీల్లో 6వ తరగతి సీట్ల భర్తీకి జూన్ నుంచి ఆగస్టు వరకు దరఖాస్తులు చేసుకున్న విషయం తెలిసిందే. విద్యార్థి రిజిస్ట్రేషన్ నంబర్, పుట్టిన తేదీ వివరాలతో పాటు క్యాప్చా కోడ్‌ను ఎంటర్ చేసి వెబ్‌సైట్ నుంచి హాల్ టికెట్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో అసిస్టెంట్ ఉద్యోగాల భర్తీకి సంబంధించి మెయిన్ రాత పరీక్షల అడ్మిట్‌కార్డులు విడుదలయ్యాయి. ఆర్బీఐ ప్రిలిమినరీ పరీక్ష నవంబర్ 18, 19 తేదీల్లో జరిగిన విషయం తెలిసిందే. ఈ పరీక్షకు సంబంధించిన ఫలితాలు ఇటీవల వెల్లడయ్యాయి. ప్రిలిమ్స్‌లో ఉత్తీర్ణులైన అభ్యర్థులు మెయిన్స్ రాసేందుకు అర్హత సాధిస్తారు. వారంతా డిసెంబర్ 31న నిర్వహించే మెయిన్స్ పరీక్షకు హాజరు కావచ్చు. కాగా ఈ నోటిఫికేషన్ కింద దేశవ్యాప్తంగా ఉన్న వివిధ ఆర్‌బీఐ శాఖల్లో 450 అసిస్టెంట్ పోస్టుల భర్తీ చేయనున్నారు. ఈ పోస్టులను ప్రిలిమినరీ, మెయిన్ ఎగ్జామినేషన్, లాంగ్వేజ్ ప్రొఫిషియన్సీ టెస్ట్ ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. ఎంపికైన అభ్యర్థులు దేశవ్యాప్తంగా ఉన్న ఆర్‌బీఐ శాఖల్లో విధులు నిర్వర్తించాల్సి ఉంటుంది. నెలకు రూ.20,700 నుంచి రూ.55,700 జీతంగా చెల్లిస్తారు.

# హెచ్- 1బీ వీసాల పునరుద్ధరణ

**న్యూఢిల్లీ, డిసెంబర్ 20 (సమ సమాజం):** అమెరికాలో పని చేస్తున్న విదేశీ టెక్ నిపుణులకు గుడ్ న్యూస్ చెప్పింది. ఇకపై వారు హెచ్-1బీ వీసాల పునరుద్ధరణ కోసం స్వదేశాలకు వెళ్లాల్సిన అవసరం లేదు అని తేల్చి చెప్పింది. అమెరికాలోనే వాటిని రెన్యువల్ చేసుకోవచ్చు అని వెల్లడించింది. ఇందుకు వీలు కల్పించే పైలట్ ప్రోగ్రామ్‌కు అమెరికా అధ్యక్ష భవనం 'వైట్ హౌస్' ఆధ్వర్యంలోని ఉన్నత స్థాయి నియంత్రణ సంస్థ ఆఫీస్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ అండ్ రెగ్యులేటరీ ఎఫైర్స్ ( ఓఐఆర్‌ఏ ) ఈ నెల 15న గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.ఇక, మూడు నెలల పాటు అందుబాటులో ఉండే ఈ పైలట్ ప్రోగ్రామ్ కింద తొలుత 20 వేల మంది విదేశీయులకు హెచ్-1బీ వీసాలను రెన్యువల్ చేయనున్నారు. దీంతో అమెరికాలో పని చేస్తున్న ఎంతో మంది భారత టెక్ నిపుణులకు లబ్ధి పొందనున్నారు.

# నిరుద్యోగాన్ని పట్టించుకోని మోడీ సర్కార్

### తిరోగమన విధానాలతో పరిశ్రమల మూత

### కార్పోరేట్లకు దోచిపెట్టడంతో బ్యాంకులపై భారం

**న్యూఢిల్లీ, డిసెంబర్ 20 (సమ సమాజం):** అధికారంలోకి వస్తే సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మభ్య పెట్టిన మోడీ ఆ ఊసే ఎత్తడం లేదు. పదేళ్లు కావస్తోంది. మరోమారు తమదే అధికారం అని ఢంకా బజాయిస్తున్నారు. స్వయం ఉపాధి పేరుతో నిరుద్యోగులను మభ్యపెడుతున్నారు. గత పదేళ్లలో.. కొత్త ఉద్యోగాలు ఇవ్వకపోగా కార్మిక వ్యతిరేక విధానాలతో వేలాది పరిశ్రమలు మూతపడడానికి కారణం అయ్యారు.బిజెపి ప్రభుత్వ అనాలోచిత, ఏకపక్ష విధానాలు రోజురోజుకు ప్రమాదకరంగా మారుతున్నాయి. పెరుగుతున్న అధిక భారాలు, పన్నులు, నిరుద్యోగం, నూతన విద్యావిధానం, ప్రభుత్వ రంగసంస్థల ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ, రాజ్యాంగ వ్యవస్థల్లో అనుచిత జోక్యం, రక్షణ రంగంలో ఉద్యోగాల కోతకు వ్యతిరేకంగా దేశ ప్రజలు పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ కారణంగా కనీసం 6 కోట్ల మందికి ఉపాధి పోయిందని అంచనా. అన్ని సంస్థలను ప్రైవేటుకు అప్పగించే పనిలో మాత్రం వేగం పెంచారు. రైల్వేరంగాన్ని కార్పొరేట్ సంస్థలకు అప్పనంగా అప్పజెప్తున్నారు. విశాఖ ఉక్కును నష్టాల పేరుతో విదేశీ కంపెనీలకు అమ్మివేసే ప్రయత్నం చేస్తున్నారు. పండించిన పంటకు గిట్టుబాటు ధరలేక, దిగుబడిలేక ఎంతో మంది రైతులు అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. కరోనా వైరస్ కష్టకాలంలో ఉపాధి లేక వేలాదిమంది ఆకలితో అలమటించారు. ఆసుపత్రులకు డబ్బులు కట్టలేక ఆస్తులు అమ్ముకున్నారు. ఎందరో ప్రాణాలు కోల్పోయారు. అలాంటి వారి కుటుంబాలు రోడ్డున పడ్డాయి. ఆనాటి పరిస్థితులను చూసి చలించిన ఎందరో వారిని దగ్గరికి తీసి, వారి ఆకలిని తీర్చి వారిని వారి గమ్యస్థలాలకు చేర్చే ప్రయత్నం చేశాయి. కానీ ప్రభుత్వం మాత్రం వారిని గాలికొదిలేసింది. మహిళలపై అత్యాచారాలు ఎక్కువయ్యాయి. కొన్ని ప్రాంతీయ పార్టీలు కూడా బిజెపి విధానాలను వ్యతిరేకించకుండా అనుకూల రాజకీయాలు చేస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం దేశ విదేశీ కార్పొరేట్లకు వివిధ రకాల రాయితీలు, కానుకలు సమర్పిస్తూ వారిని మరింత సంపన్నవంతం చేయడం దారుణం. భారత రిజర్వు బ్యాంకు గణాంకాల ప్రకారం గడచిన ఐదేళ్లలో షెడ్యూల్డు వాణిజ్య బ్యాంకులు రూ.10,09,510 కోట్ల రుణాలను మాఫీ చేశాయని కేంద్రమంత్రి తెలిపారు. అంటే సగటున ఏడాదికి రెండు లక్షల కోట్ల రూపాయల రుణాలు సంపన్నులకు రద్దయాయన్నది గుర్తించాలి. ఇందులో దాదాపు సగం సార్వత్రిక ఎన్నికల సమయంలో అంటే 2018-19, 2019-20 సంవత్సరాల్లోనే 4,70,435 కోట్లు రద్దు చేశారు. ఆ సమయంలోనే ఎన్నికల బాండ్లు భారీగా అమ్ముడు పోవడం గమనార్హం.కేవలం మాఫీ ప్రకటించడమే తప్ప రుణ వసూలు ప్రక్రియ కొనసాగుతూనే ఉంటుందని నమ్మబలికారు. ఐదేళ్లలో ఇటువంటి మాఫీ చేసిన రుణాల్లో రూ.1,32,036 కోట్లు వసూలు చేసినట్లు గొప్పగా చెప్పుకొచ్చారు. అంటే మాఫీచేసిన మొత్తంలో కేవలం పదోవంతు మాత్రమే బ్యాంకులకు వసూలయిందన్న మాట. కార్పొరేట్లు తీసుకున్న రూ.4.5 లక్షల కోట్ల బ్యాంకు రుణాల్లో కేవలం రూ. 1.61 లక్షల కోట్లు మాత్రమే వన్‌టైమ్ సెటిల్‌మెంట్ పేరుతో వసూలు చేశారు. మధ్యతరగతి ప్రజానీకం తమ గృహ రుణాలు లేదా వినిమయ రుణాలను తీసుకొని కోవిడ్ సమయంలో తిరిగి కిస్తీలు కట్టలేని పరిస్థితిలో వాటిని మాఫీ చేయాలని గగ్గోలు పెట్టినా బ్యాంకుల ఆర్థిక క్రమశిక్షణ దెబ్బతింటుందనీ, అలా చేయడం సాధ్యం కాదనీ మోడీ సర్కారు సుప్రీం కోర్టులో చెప్పింది. మరి ఈ పదేళ్లలోనే పది లక్షల కోట్ల రూపాయలకు పైగా కార్పొరేట్లకు మాఫీ చేస్తే ఆర్థిక క్రమశిక్షణ ఏమయినట్లో మోడీ సర్కారే చెప్పాలి.

# కేంద్రం ప్రజాస్వామ్యం గొంతు నొక్కుతోంది

(మొదటి పేజీ తరువాయి) ఎంపీల సస్పెన్షన్? విషయమై ప్రభుత్వంపై కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియాగాంధీ ఎదురుదాడి పెంచారు. చట్టబద్ధమైన డిమాండ్ చేసినందుకు కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్యం గొంతు నొక్కుతోందని ఆరోపించారు. డిసెంబరు 13న జరిగిన ఘటన క్షమించరానిది.. ప్రధాని సభ గౌరవాన్ని, దేశ ప్రజలను పట్టించుకోవడం లేదనే విషయం స్పష్టంగా కనిపిస్తుంది.. జమ్మూ కాశ్మీర్‌కు సంబంధించిన కొన్ని ముఖ్యమైన బిల్లులను ఈ సెషన్‌లో పార్లమెంట్ లో ఆమోదించారు.. జవహర్‌లాల్ నెహ్రూ లాంటి గొప్ప దేశ భక్తుల పరువు తీసే ప్రయత్నాలు జరిగుతున్నాయని ఆమె తెలిపారు. చారిత్రక వాస్తవాలను నిరంతరం వక్రీకరించడానికి ప్రయత్నం చేస్తున్నారు.. ఈ ప్రయత్నాలకు స్వయంగా ప్రధాని, హోంమంత్రి నాయకత్వం వహించినా మేం భయపడం, తలవంచబోం, నిజం చెప్పడానికి మేము కట్టుబడి ఉంటాము అంటూ సోనియా గాంధీ ప్రకటించారు.

# కాళేశ్వరం పేరుతో 97,448 కోట్ల రుణం

## కాళేశ్వరం, మిషన్ భగీరథ పేరుతో అప్పులు

### తెచ్చిన అప్పులతో అడ్డగోలుగా ఖర్చులు

### ఆదాయవనరులు చూపి మోసగించారు

### ఆర్‌బిఐ, కాగ్ నివేదికలే సాక్ష్యం

### కెసిఆర్ కుటుంబం గుప్పిట్లో నీటిపారుదల శాఖ

### హరీష్ వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించిన సిఎం రేవంత్

### అబద్దాలు చెబితే ఊరుకునేది లేదని హెచ్చరిక



**హైదరాబాద్, డిసెంబర్ 20 (సమ సమాజం):** కాళేశ్వరం ప్రాజెక్టును 80వేల కోట్లతో కట్టామనడం అబద్ధమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. తొమ్మిదిన్నర సంవత్సరాలుగా కేసీఆర్ కుటుంబ సభ్యులు తప్ప ఇతరులెవరూ సాగునీటి పారుదల శాఖకు మంత్రులుగా పని చేయలేదన్నారు. కాళేశ్వరం కార్పొరేషన్ రుణమే 97,448 కోట్లు మంజూరైందన్నారు. ప్రభుత్వం పెట్టిన ఖర్చు, తెచ్చిన రుణాలు కలిపితే అసలు లెక్క తేలుందన్నారు. ప్రభుత్వం అడ్డుగోలుగా అప్పులు తెచ్చింది కాకుండా...ప్రభుత్వాన్ని దబాయిస్తు న్నారని అన్నారు. దీనికి సంబంధించి కాగ్, ఆర్‌బిఐ నివేదికలు కూడా ఉన్నాయని అన్నారు. అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ అవాస్తవాలతో హరీశ్ రావు సభను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. సభను తప్పు దోవ పట్టించే విధంగా సభ్యులు ఎవరైనా మాట్లాడినా, సమాచారం ప్రవేశపెట్టిన ఎలాంటి చర్యలు తీసుకోవాలో శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు పరిశీలించాలని కోరారు. కాళేశ్వరం నీటితో వ్యాపారం చేస్తామని చెప్పి అప్పులు తెచ్చారని మండిపడ్డారు. కాళేశ్వరం నీటితోనే ఏటా 5వేల కోట్లు సంపాదిస్తామని చెప్పారని సభకు తెలిపారు. గత ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా ఆర్థిక సంస్థలను తప్పుదోవ పట్టించి, అత్యధిక వడ్డీతో రుణాలు తీసుకొచ్చిందన్నారు. రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని కాగ్ నివేదిక ఇచ్చిందని గుర్తు చేశారు. ప్రభుత్వం విధానాన్ని మార్చుకోవాలంటూ కాగ్ మొట్టికాయలు వేసిందన్నారు. మిషన్ భగీరథతో 5,700 కోట్లు సంపాదిస్తామని, బ్యాంకులకు తప్పుడు నివేదికలు ఇచ్చి రుణాలు తెచ్చారని రేవంత్ రెడ్డి అన్నారు. కాళేశ్వరం, మిషన్ భగీరథతో 10వేల కోట్లు వసూలు చేస్తామని నివేదికలు ఇచ్చారని తెలిపారు. అంతకుముందు మాజీ మంత్రి హరీశ్ రావు ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. సొంత ఆదాయ వనరులతో రాష్ట్రాన్ని దేశంలోనే నంబర్ వన్ స్థానంలో నిలిపామన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శ్వేత పత్రాన్ని విడుదల చేశారు. 42 పేజీల శ్వేత పత్రాన్ని సభ్యులకు అందించారు. ప్రభుత్వ శ్వేతపత్రంపై హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. 42 పేజీల పుస్తకం ఇచ్చి వెంటనే మాట్లాడాలంటే ఎలా..? అని అభ్యంతరం వ్యక్తం చేశారు. నివేదికను చదివే సమయం కూడా తమకు ఇవ్వలేదని.. ముందు రోజే డాక్యుమెంట్ ఇచ్చి ఉంటే బాగుండేదన్నారు. ప్రభుత్వ సమాధానం సంతృప్తిగా లేకపోతే నిరసన చేపట్టే అవకాశం తమకు ఉందన్నారు. 15.6 శాతం వృద్ధి రేటుతో తెలంగాణను దేశంలోనే అగ్రస్థానంలో నిలిపామన్నారు. ప్రభుత్వం విడుదల చేసిన శ్వేతపత్రం...తప్పుల తడకగా ఉందని, అంకెల గారడీ తప్ప ఏమీ లేదన్నారు. రాష్ట్రం దివాళా తీసిందని అని ప్రచారం చేస్తే, పెట్టుబడులు వస్తాయా అని నిలదీశారు. శ్వేతపత్రం విడుదలలో గత ప్రభుత్వాలను ఇబ్బంది పెట్టాలనే ఆలోచన కనిపిస్తోందన్నారు. ఈ క్రమంలో అసెంబ్లీలో కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఎమ్మెల్యే హరీష్‌రావు మధ్య మాటల యుద్ధం నడిచింది. కాళేశ్వరంపై వెంటనే సెట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని.. నిప్పులో కాల్చితేనే బంగారం విలువ తెలుస్తుందని ఎమ్మెల్యే హరీష్‌రావు అన్నారు. కొత్త సీఎంకు విషయం అర్థం కావడానికి కొంత సమయం పడుతుందన్నారు. కాళేశ్వరం కార్పొరేషన్ కింద తీసుకున్న అప్పు కేవలం కాళేశ్వరం కోసమే ఖర్చు చేయలేదన్నారు. పాలమూరు ప్రాజెక్టుకు కూడా ఖర్చు చేశామన్నారు. 'మీ విజ్ఞతను వినియోగించి సంపదను సమకూర్చుకోండి.. కానీ మా మీద నెపం నెట్టి తప్పించుకోకండి. రాష్ట్ర పరపతిని దిగజార్చకండి. రాష్ట్ర భవిష్యత్తును అంధకారం చేయకండని అంటూ హరీష్‌రావు హితవుపలికారు. దీనిపై సీఎం రేవంత్ రెడ్డి స్పందిస్తూ.. 2014నుంచి 16వరకు హరీష్ రావు నీటిపారుదుల శాఖ మంత్రిగా పనిచేశారు. ఆ తర్వాత కేసీఆర్ చేశారు. నీటిపారుదల శాఖ మంత్రిగా తొమ్మిదిన్నర ఏళ్ళు వారి కుటుంబం తప్ప మరెవరు చేయలేదు. కాళేశ్వరం ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.80 వేల కోట్లు కాదు. కాళేశ్వరం ఇరిగేషన్ ప్రాజెక్టు కార్పొరేషన్‌కు రూ.97,449 కోట్లు. ఇవి కాకుండా రాష్ట్ర ప్రభుత్వం కూడా కొంత ఖర్చు చేసింది. హరీష్ రావు సభను తప్పుదోవ పట్టిస్తున్నారు. 2014కు ముందు ప్రజలు మంచినీరు తాగలేదా? బీఆర్ఎస్ వచ్చాకనే మంచినీళ్లు తాగినట్లు చెబుతున్నారు. మిషన్ భగీరథ వల్ల ఐదు వేల కోట్ల ఆదాయం వస్తుందని మభ్యపెట్టి లోన్లు తెచ్చారు. అప్పులు చేసిన విషయాన్ని అంగీకరించకుండా దబాయిస్తున్నారు. అత్యధిక వడ్డీలకు అప్పులు తెచ్చి రాష్ట్రాన్ని అప్పుల కూపంగా మార్చారని కాగ్ చెప్పిందని సీఎం రేవంత్ పేర్కొన్నారు.

# నాగార్జునను అరెస్టు చేయాలి

### తెలంణాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు.

**హైదరాబాద్, డిసెంబర్ 20 (సమ సమాజం):** తెలుగులో సక్సెస్ ఫుల్ టాక్ తో దూసుపోయిన ఏకైక షో బిగ్ బాస్.. ఇప్పటివరకు ఏడు సీజన్ లను పూర్తి చేసుకుంది.. బిగ్‌బాస్ సీజన్ 7 గ్రాండ్ ఫినాలే ఆదివారం జరిగింది. కామన్ మ్యాన్‌గా హౌస్‌లోకి ఎంట్రీ ఇచ్చిన రైతుబిడ్డకు పల్లవి ప్రశాంత్ బిగ్‌బాస్ టైటిల్ గెలుచుకుని విజేతగా నిలిచాడు.. అప్పటివరకు బాగానే ఉంది. కానీ ప్రశాంత్, అమర్ లు బయటకు రాగానే వారి ఫ్యాన్స్ రెచ్చిపోయారు.. ప్రశాంత్, అమర్‌దీప్, ఇతర ఇంటి సభ్యుల ఫ్యాన్స్ మధ్య గొడవలు జరిగాయి.పల్లవి ప్రశాంత్ అభిమానులు అమర్‌దీప్, అశ్వినీ కారు అద్దాలను బద్దలు కొట్టడమే కాకుండా.. ఆర్టీసీ బస్సులను ధ్వంసం చేశారు. దీనిపై ఆర్టీసీ ఎండీ సజ్జనార్ స్పందించిన విషయం తెలిసిందే. ఆర్టీసీపై దాడి అంటే సమాజంపై దాడి చేసినట్లేనని హెచ్చరించారు.. ఇలా అభిమానం పేరుతో చేసే పిచ్చి చేష్టలు సమాజానికి మంచిది కాదని కొందరు ప్రముఖులు సైతం ఈ ఘటన పై మండిపడుతున్నారు.. ఇదిలా ఉండగా.. అడ్వకేట్ అరుణ్ కుమార్ షోకు హోస్ట్‌గా వ్యవహరిస్తున్న నాగార్జున షో నిర్వాహకులను అరెస్ట్ చేయాలని హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.. బిగ్‌బాస్ పేరుతో అక్రమంగా 100 రోజుల పాటు కంటెస్టెంట్లను నిర్బంధించడంపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేస్తూ పిటీషన్ వేశారు. బిగ్‌బాస్ పోటీలో ఉన్న వారిని విచారించాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఇదే విషయం పై మహిళ కమిషన్ ఛైర్మన్‌కు కూడా ఫిర్యాదు చేస్తామని పిటీషనర్ అరుణ్ కుమార్ వెల్లడించారు. అలాగే ప్రభుత్వ ఆస్తులను నాశనం చేయడం వెనకున్న కుట్రను బయటకు తీయాలని ఆయన డిమాండ్ చేశారు..

# బొల్లారం పబ్లిక్ స్కూల్ లో సెమీ - క్రిస్మస్ వేడుకలు

### ముఖ్య అతిథిగా హాజరై నూతన సంవత్సర క్యాలెండర్ ని ఆవిష్కరించిన వైస్ చైర్మన్ అంతిరెడ్డి అనిల్ కుమార్ రెడ్డి.




**బొల్లారం, డిసెంబర్ 20 (సమ సమాజం)** పటాన్ చెరు నియోజకవర్గం బొల్లారం మున్సిపల్ పరిధిలోని పబ్లిక్ స్కూల్ లో సెమీ - క్రిస్మస్ వేడుక,పాఠశాల ప్రిన్సిపాల్ ప్రభుకుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి,2024 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన కాంగ్రెస్ నేత బొల్లారం మున్సిపల్ వైస్ చైర్మన్ అంతిరెడ్డి అనిల్ కుమార్ రెడ్డి ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం వారిని ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ వేడుకను పురస్కరించుకుని ఆయన మాట్లాడుతూ ముందుగా పాఠశాల ఉపాధ్యాయ బృందానికి,విద్యార్థిని -విద్యార్థులకు సెమీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో, తోటి విద్యార్థులతో స్నేహాభావంతో మెలగాలని ఆయన ఆకాంక్షించారు. రానున్న పదవ తరగతి బోర్డ్ పరీక్షలలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు తన తరుపున బహుమతులు అందజేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఈఓ ప్రకాష్, నూతన ఎంఈఓ జెమిని,పాస్టర్ జోబాబు, పాఠశాల ఉపాధ్యాయులు సువర్ణ, కవిత, రమ్య తదితరులు పాల్గొనడం జరిగింది.

# స్టాక్ మార్కెట్ కొత్త రికార్డు

## సెన్సెక్స్ 72000 దిశగా, 21500 దాటిన నిఫ్టీ

**న్యూఢిల్లీ, డిసెంబర్ 20 (సమ సమాజం):** సెన్సెక్స్ మరో కొత్త చరిత్ర సృష్టించింది. సెన్సెక్స్ 72000, నిఫ్టీ 21500 దాటాయి. బుధవారం సెన్సెక్స్ సరికొత్త ఆల్ టైమ్ గరిష్ట స్థాయి 71647 వద్ద ప్రారంభమైంది. నిఫ్టీ కూడా చరిత్ర సృష్టించింది. 21543 స్థాయిలో ప్రారంభమైంది. బుధవారం సెన్సెక్స్ 210 పాయింట్లు లాభపడగా, నిఫ్టీ 90 పాయింట్లు లాభపడింది. అంతకుముందు మంగళవారం, సెన్సెక్స్ ఆల్ టైమ్ 71623.7కి చేరుకుంది. డిసెంబర్ 8వ తేదీనే 21000 పాయింట్ల స్థాయిని దాటి ప్రస్తుతం 22000 వేల దిశగా పయనిస్తోంది. ప్రస్తుత సంవత్సరంలో నిఫ్టీలో 2900 పాయింట్ల భారీ జంప్ కనిపించింది. డిసెంబర్ 30, 2022న ఇది 18,105 స్థాయిలో ఉంది.మార్కెట్ ప్రారంభమైన కొద్ది నిమిషాల్లోనే సెన్సెక్స్ 71832 వద్ద సరికొత్త శిఖరాన్ని తాకింది. ఇది జరిగిన కొద్దిసేపటికే సెన్సెక్స్ మరో కొత్త గరిష్ట స్థాయి 71866కు చేరుకుంది. కాగా, నిఫ్టీ 21577 వద్దకు చేరుకుంది. బీఎస్ఈలో 2701 స్టాక్‌లు ట్రేడవుతున్నాయి. వీటిలో ఎరుపు రంగులో 527, ఆకుపచ్చ రంగులో 2096 మాత్రమే ఉన్నాయి. ఈ కాలంలో 113 స్టాక్‌లు అప్పర్ సర్క్యూట్‌లో, 43 లోయర్ సర్క్యూట్‌లో ఉన్నాయి. ఇది కాకుండా 187 స్టాక్‌లు 52 వారాల గరిష్ఠ స్థాయి వద్ద ట్రేడవుతుండగా 8 మాత్రమే కనిష్ఠ స్థాయికి చేరుకున్నాయి.నిఫ్టీ టాప్ గెయినర్స్‌లో టెక్ మహీంద్రా 1.92 శాతం పెరిగి రూ.1306కు చేరుకుంది. ఎల్‌టీఐ మైండ్ ట్రీ 1.48 శాతం పెరిగి రూ.6203.40 వద్ద ఉంది. టీసీఎస్, విప్రో, ఇన్ఫోసిస్‌లు కూడా ఒక శాతానికిపైగా పెరిగాయి. కాగా, నిఫ్టీ టాప్ లూజర్లలో మహీంద్రా అండ్ మహీంద్రా, మారుతీ ఉన్నాయి. మరోవైపు అదానీ గ్రూప్ షేర్లు కూడా పెరుగుతున్నాయి. ప్రారంభ ట్రేడింగ్‌లో, అదానీ ఎనర్జీ సొల్యూషన్ 4.46 శాతం పెరిగి రూ.1124.20కి చేరుకుంది. అదానీ పవర్ దాదాపు 0.36 శాతం పెరిగి రూ.537.40 వద్ద ఉంది. అదానీ ఎంటర్‌ప్రైజెస్ 2951.60కి చేరుకుంది.

# తెలంగాణ ఆర్టీసీకి భారీగా పెరిగిన ఆదాయం

### ఒకేరోజులోనే 51.74 లక్షల మంది ప్రయాణం

**హైదరాబాద్, డిసెంబర్ 20 (సమ సమాజం):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత బస్సు ప్రయాణం అమలులోకి రావడంతో ఆర్టీసీ ఆదాయం భారీగా పెరిగింది. ఆర్టీసీ బస్సులన్నీ ప్రయాణికులతో కిక్కిరిసిపోతున్నాయి. రేవంత్ సర్కార్ అధికారం చేపట్టిన తర్వాత రాష్ట్రంలో మహాలక్ష్మి పథకం అమలులోకి తీసుకొచ్చారు. దీంతో డిసెంబర్ 9వ తేదీ నుంచి మహిళలకు ఉచిత ప్రయాణం అమల్లోకి వచ్చింది. మహిళలకు పల్లె వెలుగు, సిటీ ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించారు. నిలబడటానికి చోటులేనంతగా బస్సులన్నీ ప్రయాణికులతో కిటకిటలాడుతున్నాయి. ఈ పథకం ప్రారంభమైన తర్వాత సోమవారం రోజు రాష్ట్రవ్యాప్తంగా రికార్డు స్థాయిలో ఏకంగా 51.74 లక్షల మంది ప్రయాణాలు చేసినట్లు



తెలంగాణ ఆర్టీసీ వర్గాలు వెల్లడించాయి. బస్ పాసులను మినహాయిస్తే.. దాదాపు 48.5 లక్షల మంది ప్రయాణికులకు ఆర్టీసీ టికెట్ జారీ చేసింది. మొత్తం ప్రయాణికుల్లో 30.16 లక్షల మంది మహిళలే కావడం గమనార్హం. మహాలక్ష్మి పథకం ప్రారంభానికి ముందు మొత్తం ప్రయాణికుల్లో మహిళలు కేవలం 40 శాతం మాత్రమే ఉండేవారు. ఇప్పుడు ఆ సంఖ్య 60 శాతానికి చేరినట్లు ఆర్టీసీ వర్గాలు చెబుతున్నాయి. ఉచిత ప్రయాణాలకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి రీయింబర్స్‌మెంట్ కింద ఆర్టీసీ నిధులు చేరతాయన్న విషయం తెలిసిందే. దీంతో బస్సు ప్రయాణికుల సంఖ్య పెరగడంతో సోమవారం ఒక్కరోజులోనే ఆర్టీసీకి రూ.21.10 కోట్ల ఆదాయం వచ్చింది. ఈ మేరకు ఆ సంస్థ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మూడు ఆర్టీసీ జోన్లలో సోమవారం బస్సులు 33.36 లక్షల కిలోమీటర్లు తిరిగాయి. అత్యధికంగా కరీంనగర్ జోన్‌లో 14.49 లక్షల కిలోమీటర్లు తిరిగాయి. ఇక గ్రేటర్ హైదరాబాద్ జోన్‌లో 10.93 లక్షల కిలోమీటర్లు తిరిగాయి. డిసెంబరులో ఇప్పటి వరకు డిసెంబర్ 4వ తేదీన అత్యధికంగా 34.16 లక్షల కి.మీ. బస్సులు తిరగగా రూ.21.04 కోట్ల ఆదాయం వచ్చింది. డిసెంబర్ 18న 33.36 లక్షల కిలోమీటర్లు మాత్రమే బస్సులు తిరిగినా రూ.21.10 కోట్ల ఆదాయం వచ్చింది. బస్సుల ఆక్యుపెన్సీ రేషియో 97.31 శాతానికి పెరిగినట్లు ఆర్టీసీ వర్గాలు వెల్లడించాయి.

# యుద్ధాన్ని త్వరగా ముగించాలి



(మొదటి పేజీ తరువాయి) పలు అంశాలపై ఇరు దేశాల ప్రధానుల మధ్య చర్చలు జరిగాయి. ఇటీవల జరిగిన పరిణామాల గురించి నెతన్యాహు మోదీకి వివరించారు. చర్చలు ఫలప్రదంగా సాగాయని ఆ తర్వాత మోదీ సోషల్ మీడియా వేదిక ఎక్స్‌లో వెల్లడించారు. అయితే ఎర్ర సముద్రంలో సరకు రవాణా నౌకలపై జరుగుతున్న దాడులపట్ల ఇరువురు నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. బాబ్ ఎల్– మండెప్ ప్రాంతంలో ఆ నౌకలకు రక్షణ కల్పించే చర్యల దిశగా వారి చర్చలు సాగాయి. ఇరాన్ మద్దతుతో హౌతీ రెబల్స్ దాడులు చేయడం గురించి ఇరు దేశాల నేతలు మాట్లాడుకున్నారని ఇజ్రాయెల్ ప్రధానమంత్రి కార్యాలయం వెల్లడించింది. 'ఇరువురు నేతలు సరకు రవాణా నౌకల ప్రయాణం సాఫీగా సాగాల్సిన అవసరాన్ని గురించి చర్చించారు. హౌతీ దాడుల కారణంగా అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ ఎదుర్కొనే ఇబ్బందులపై చర్చలు జరిపారు. ఇండియా, ఇజ్రాయెల్ ఆర్థిక సంబంధాలపై పడే ప్రభావం గురించి కూడా మాట్లాడారు' అని ప్రధాని కార్యాలయం వివరించింది. ఇజ్రాయెల్‌కు అత్యవసరంగా కావాల్సిన కార్మికుల అంశం ఇరువురు నేతల మధ్య చర్చకు వచ్చింది. ఇలాగే పలు అంశాలపై తరచూ మాట్లాడుకుందామని ఇద్దరు నేతలు నిర్ణయించుకున్నారు. గాజా ప్రజలకు మానవతా సాయాన్ని అందించేందుకు వీలుగా కాల్పుల విరమణ పాటించేలా మరోసారి ఐక్యరాజ్య సమితి ఓటింగ్ నిర్వహించనున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో బ్రిటిష్ సీక్రెట్ ఇంటెలిజెన్స్ సర్వీస్ మాజీ చీఫ్ జాన్ సాయర్స్ కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికాను ఈసారి ఓటింగ్‌కు దూరంగా ఉంచాలనే ముసాయిదాను రూపొందించేందుకు దౌత్యవేత్తలు యోచిస్తున్నట్లు తెలిపారు. దీనివల్ల తీర్మానం ఆమోదం పొందే అవకాశం ఉందని చెప్పారు. ఇంతకు ముందు కాల్పుల విరమణ కోసం ఐక్యరాజ్య సమితి ఓటింగ్ నిర్వహించింది. కానీ వీటో పవర్?తో ఆమోదం పొందకుండా అమెరికా అడ్డుకుంది.

# బస్సులు భారీగా రద్దీ..

## స్టేజీల్లో ఆర్టీసీ బస్సులు ఆపలేని పరిస్థితి

ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు

స్కూల్ కి వెళ్లి చదువుకునే విద్యార్థులకు ఇబ్బందులు

సమయానికి పాటశాలలకు వెళ్ళలేని పరిస్థితి

మహిళలకు ఉచిత ప్రయాణంపై రోడ్డెక్కిన విద్యార్థులు



**హైదరాబాద్, డిసెంబర్ 20 (సమ సమాజం):** మహిళలకు ఉచిత బస్సు ప్రకటన తర్వాత ఆర్టీసీ బస్సుల్లో రద్దీ తారస్థాయికి చేరింది. ఆర్టీసీ బస్సుల్లో మునుపెన్నడు లేని విదంగా మహిళల ప్రయాణాలు పెరగడం.. బస్సులు రద్దీగా కనిపించడం.. అటు స్టేజీల్లో ఆర్టీసీ బస్సులు ఆగే పరిస్థితి కూడా లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఇదే సమస్య కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది. అటు ఆటో యూనియన్లు సైతం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని రద్దు చేయాలని.. ఈ పథకంతో గిరాకీలి లేక రోడ్డున పడుతున్నామని.. మా పొట్ట మీద కొట్టొద్దంటూ రోడ్డెక్కి నిరసనలు ఆందోళన చేస్తున్నారు ఆటో డ్రైవర్లు. ఇప్పుడు ఈ లిస్టులోకి విద్యార్థులు సైతం వచ్చి చేరారు. మాకు ప్రతిరోజు ఉదయం సాయంత్రం రావాల్సిన బస్సులు నిండుగా వస్తున్నాయని.. రద్దీ కారణంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం చేయలేకపోతున్నామని.. మాకు పాసులు ఉన్నా.. మా కోసం బస్సులు ఆపడం లేదని రోడ్డెక్కి ఆందోళనకు దిగుతున్నారు అక్కడి విద్యార్థులు. మా బస్సులు మాకు వేయండి మహాప్రభువు అంటూ ప్రభుత్వాన్ని.. ఆర్టీసీ అదికారులను వేడుకుంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అనేక సమస్యలకు కేరాఫ్ అడ్రస్‌గా మారుతోంది. అటు మంచిర్యాల జిల్లా చెన్నూర్ పట్టణంలోని బస్ స్టాండ్ నుండి కోటపల్లి మెడల్ స్కూల్ కి వెళ్లి చదువుకునే విద్యార్థులకు సరిపడా బస్సు లు లేక తాము నానా ఇబ్బందులు ఎదుర్కుంటున్నామని ఆవేదన వ్యక్తం చేస్తూ రోడ్డెక్కుతున్నారు మోడల్ స్కూల్ విద్యార్థులు. సమయానికి బస్సులు లేక ఉన్న బస్సుల్లోను రద్దీ కారణంగా ప్రయాణాలు చేయలేక క్లాసులకు దూరమవుతున్నామని.. మమ్మల్ని స్కూల్ కు దూరం చేసే ఈ పథకాన్ని నిలిపివేయాలంటూ.. చెన్నూరు బస్ స్టాండ్ లో వీవాంట్ బస్సెస్ అంటూ నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు కోటపల్లి మోడల్ స్కూల్ విద్యార్థులు. ఉదయం వేళలో రెండు బస్‌లు మాత్రమే అటుగా వెళ్తాయని.. కానీ మహిళలకు ఉచిత బస్ ప్రయాణం నిర్ణయంతో ఆ రెండు బస్సులు నిత్యం రద్దీగా ఉంటున్నాయని.. ప్రయాణికుల తాకిడితో మేము స్కూల్ కు వెళ్లలేక పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఉచిత బస్ ప్రయాణం పథకం అమలు తర్వాత నుంచి నిత్యం ఇదే సమస్య తలెత్తుతోందని.. ప్రభుత్వ నిర్ణయం మమ్మల్ని చదువులకు దూరం చేసేలా మారిందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తాము పదవ తరగతి చదువుతున్నామని సమయానికి బస్‌లు లేక స్కూల్‌కి ఆలస్యంగా వెళ్లే పరిస్థితులు తలెత్తాయని ఇది ఇలాగే కొనసాగితే మా భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారుతుందని కోటపల్లి మోడల్ స్కూల్ విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఆర్టీసీ అధికారులకు ఆదేశాలు జారీ చేసి, బస్‌ల సంఖ్యను పెంచి తమకు ఇబ్బందులు లేకుండా చూడాలని డిమాండ్ చేస్తున్నారు.

# తిరుమలలో మరోసారి చిరుత అలజడి

**తిరుపతి, డిసెంబర్ 20 (సమ సమాజం):** తిరుమలలో భక్తుల్ని మరోసారి చిరుత భయపెట్టింది. అలిపిరి నడకమార్గంలో నరసింహ స్వామి ఆలయం సమీపంలో ఓ చిరుత పులి కనిపించింది. దీంతో అధికా రులు అప్రమత్తం అయ్యారు. నడకదారిలో గుంపులుగా భక్తులను పంపుతున్నారు. మరోవైపు చిరు తను ట్రేస్ చేసి పట్టుకునేందుకు ఫారెస్ట్ అధికారులు ప్రయత్నిస్తున్నారు.

# హరీష్ రావును తండ్రీకొడుకులు వాడుకుని వదిలేసారు



(మొదటి పేజీ తరువాయి) వాడుకోవాల్సినంత వాడుకుంటారని అంటూ కాంగ్రెస్ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి చేసిన అసెంబ్లీలో దుమారాన్ని రేపాయి. దీనిపై విపక్ష బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ప్రతి వ్యాఖ్యయతో దుమారం చెలరేగింది. మాజీ మంత్రి హరీష్ రావుకు మాట్లాడే అవకాశం ఇవ్వాలంటూ స్పీకర్ పోడియంలోకి ఎమ్మెల్యేలు దూసుకెళ్లారు. కాగా.. నువ్వు ఎంత అరిచినా నీకు మంత్రి మంత్రి పదవి ఇవ్వరని అంటూ కాంగ్రెస్ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డిపై మాజీ మంత్రి హరీశ్ రావు మంగళవారం అసెంబ్లీలో వ్యంగ్యాస్త్రాలు సంధించారు. దీనికి కౌంటర్‌గా రాజగోపాల్ రెడ్డి బుధవారం అసెంబ్లీలోనే సమాధానం ఇచ్చారు. గులాబీ పార్టీ ఎమ్మెల్యేల తీరుపై మంత్రి శ్రీధర్ బాబు అసహనం వ్యక్తం చేశారు. స్పీకర్‌ను బెదిరించడం సరికాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే వైఖరిపై స్పీకర్ గడ్డం ప్రసాద్ కూడా అసంతృప్తి వ్యక్తం చేశారు. కొత్త ఎమ్మెల్యేలను వెల్‌లోకి పంపించడం మంచి పద్ధతి కాదని అసహనం వ్యక్తం చేశారు. ఇలాంటివి మళ్లీ పునరావృతం కాకూడదని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు సూచించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల తీరుపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కూడా స్పందించారు. రాజగోపాల్ రెడ్డి మాట్లాడిన దాంట్లో తప్పేముందని ప్రతిపక్షాన్ని ప్రశ్నించారు. బీఆర్ఎస్ నేతలు ఆయన పేరు ఎందుకు తీశారని ప్రశ్నించారు. తనకు సమయం ఇవ్వాలని శాసనసభ వ్యవహారాల మంత్రి చెబితే.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమయం ఇవ్వొద్దని స్పీకర్‌ని నియంత్రిస్తున్నారని, ఇదెక్కడి పద్ధతి అని బీఆర్ఎస్ అగ్రనేత హరీశ్ రావు మండిపడ్డారు. రాజగోపాల్ రెడ్డి పేరు నేను తీయలేదు. ఆయనే నా పేరు తీసి నా మీద కామెంట్లు చేశారు. మీ పార్టీ లాగా రూ.50 కోట్లు ఇచ్చి పీసీసీ పదవి దక్కించుకోవాల్సిన కర్మ మాకు పట్టలేదని హరీశ్ రావు ఫైర్ అయ్యారు. మాజీ మంత్రి హరీష్ రావు తన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. హరీష్ రావు కొత్త సభ్యులకు ఆదర్శంగా ఉండాలని, స్పీకర్ ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. హరీష్ రావు వ్యాఖ్యలను ఖండిస్తున్నామని అన్నారు. వ్యాఖ్యలను వెనక్కి తీసుకోకుంటే హరీష్ రావుని బహిష్కరించాల్సి ఉంటుందని శ్రీధర్ బాబు మండిపడ్డారు. మంత్రి వ్యాఖ్యలకు హరీశ్ రావు కౌంటర్ ఇస్తూ.. ఆ కామెంట్స్ తాను చేసినవి కావని, రూ.50 కోట్లు ఇచ్చి పీసీసీ పదవి తెచ్చుకున్నారని కోమటిరెడ్డి బ్రదర్సే చెప్పారని బదులిచ్చారని అన్నారు. రాజగోపాల్ రెడ్డి తన వ్యాఖ్యలు ఉపసంహరించుకుంటే నేను నా వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటా అని హరీశ్ రావు అన్నారు. సభా నాయకుడి మీద ఇలాంటి వ్యాఖ్యలు చేయడం తగదంటూ స్పీకర్ గడ్డం ప్రసాద్ కలగజేసుకున్నారు. తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని హరీష్ రావుని కోరారు.

# తెలంగాణ సంస్కృతి ప్రతిబింబించేలా నూతన తెలంగాణ భవన్

**న్యూ ఢిల్లీ, డిసెంబర్ 20 (సమ సమాజం):** తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించేలా దేశ రాజధానిలో నూతన తెలంగాణ భవన్ నిర్మించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్ణయించారు. ఢిల్లీలో తెలంగాణ, ఏపీ రాష్ట్రాల మధ్య ఉన్న ఉమ్మడి ఆస్తుల విభజనపై అధికారులతో జరిపిన సమీక్ష సందర్భంగా కొత్త భవన్ నిర్మాణం చేపట్టేందుకు ఆయన గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. పార్టీ పెద్దలను కలిసేందుకు మంగళవారం మధ్యాహ్నం ఢిల్లీకి వచ్చిన రేవంత్‌రెడ్డి తన నివాసంలో ఉమ్మడి ఆస్తుల విభజన అంశాలపై తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్, భవన్ ఓఎస్డీ సంజయ్ జాజులతో సమీక్ష నిర్వహించారు. భవన్ మొత్తం విస్తీర్ణం, అందులో ఉన్న భవనాలు, వాటి ప్రస్తుత పరిస్థితి, తెలంగాణ వాటా తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఢిల్లీలో ఉమ్మడిగా 19.781 ఎకరాల భూమి ఉందని, ఇందులో ఉమ్మడి భవన్ పరిధిలోని 8.781 ఎకరాల్లో శబరి బ్లాక్, అంతర్గత రోడ్లు, గోదావరి బ్లాక్, 3.359 ఎకరాల్లో ఓల్డ్ నర్సింగ్ హాస్టల్, 7.641 ఎకరాల్లో పటౌడి హౌస్ ఉన్నాయని అధికారులు వివరించారు. ఇందులో పునర్విభజన చట్టం ప్రకారం 42–58 నిష్పత్తిలో తెలంగాణకు 8.245 ఎకరాలు, ఏపీకి 11.536 ఎకరాలు వస్తుందని చెప్పారు. ప్రస్తుత భవనాలు, సిబ్బంది నివాస గృహాల స్థితిపై ముఖ్యమంత్రి ఆరా తీశారు. ప్రస్తుత భవనాలన్నీ మూడు, నాలుగు దశాబ్దాల క్రితం నిర్మించినవని, చాలావరకు శిథిలావస్థకు చేరడంతో మరమ్మతులు చేయిస్తున్నామని గౌరవ్ ఉప్పల్ వివరించారు. దీనికి ముఖ్యమంత్రి స్పందిస్తూ, తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు ప్రతిబింబించేలా నూతన భవనం నిర్మించుకుందామని చెప్పారు. ఇదే సమయంలో ఆస్తుల విభజన పక్రియను వేగిరం చేసే అంశంపై దృష్టి సారించాలని సూచించారు. ఆస్తుల విభజనపై అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. ఇది ఇలావుంటే, ‹రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై పార్టీ అధిష్టాన పెద్దలతో చర్చించేందుకు ఢిల్లీ వచ్చిన రేవంత్‌రెడ్డి ఏఐసీసీ సంస్థాగత వ్యవహారాల ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో భేటీ అయ్యారు. ఈ భేటీలో మంత్రి పదవులు, నామినేటెడ్ పదవుల భర్తీ, వచ్చే పార్లమెంట్ ఎన్నికలు, రాజకీయ వ్యవహారాల కమిటీలో చేసిన తీర్మానాలు, ఆరు గ్యారంటీల అమలు, పీసీసీ అధ్యక్షుడి ఎంపిక, ఎమ్మెల్సీ అభ్యర్థుల ఖరారు వంటి అంశాలపై చర్చించినట్లు తెలిసింది. పార్టీ కోసం పనిచేసిన సీనియర్లు, మద్దతుగా నిలిచిన జేఏసీ, కుల సంఘాల నేతలు, తెలంగాణ ఉద్యమకా రులకు నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యం ఇవ్వాలని కేసీ సూచించినట్లు తెలిసింది. మంత్రి పదవుల భర్తీపై ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే, రాహుల్, ప్రియాంకతో చర్చించిన అనంతరమే ఓ నిర్ణయానికి రావాలని తీర్మానించినట్లు సమాచారం. కాగా, ఢిల్లీలోని రాజకీయ ప్రముఖులు, గతంలో తనతో కలిసి పనిచేసిన ఎంపీలకు రేవంత్‌రెడ్డి విందు ఇచ్చారు. తుగ్లక్‌రోడ్డులోని ముఖ్యమంత్రి అధికార నివాసంలో ఏర్పాటు చేసిన విందుకు ఎంపీలు శశిథరూర్, మాణిక్యం ఠాగూర్, సుదీప్ బందోపాధ్యాయ, దీపేందర్ హుడా, సుప్రియా సూలే, కార్తి చిదంబరం, మాగుంట శ్రీనివాసరెడ్డి, డీకే సురేశ్, రఘురామ కృష్ణరాజు, సీఎం రమేశ్, నిరంజన్‌రెడ్డితోపాటు మరికొందరు హాజరైనట్లు తెలిసింది.

# ఇండియా కూటమి ప్రధాని అభ్యర్థి మల్లాఖార్జున ఖర్గే?



**న్యూ ఢిల్లీ, డిసెంబర్ 20 (సమ సమాజం):** వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో విపక్ష ఇండియా కూటమి ప్రధాని అభ్యర్థిగా కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే పేరును పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ, ఢిల్లీ సీఎం కేజీవ్రాల్ ప్రతిపాదించారు. మంగళవారం ఢిల్లీలో విపక్ష ఇండియా కూటమి సమావేశం జరిగింది. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో విపక్ష ఇండియా కూటమి గెలిస్తే, ఖర్గే మొట్టమొదటి దళిత ప్రధాని అవుతారని కేజీవ్రాల్ వ్యాఖ్యానించారు. అయితే ఈ అంశంపై కూటమి ఎలాంటి నిర్ణ యం తీసుకోలేదని తెలిసింది. దీనిపై ఖర్గే మాట్లాడుతూ, 'అణగారిన వర్గాల కోసం పనిచేస్తున్నా. విపక్ష ఇండియా కూటమి గెలుపు సాధించటం ముఖ్యం. ప్రధాని ఎవరన్నది ఎంపీలు ప్రజాస్వామ్యబద్ధంగా నిర్ణయిస్తారు' అని అన్నారు. ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత విపక్ష ఇండియా కూటమి నేతలు సమావేశమవ్వటం ఇదే మొదటిసారి. సీట్ల సర్దుబాటుపై వీలైనంత త్వరగా ఖరారు చేయాలని సమావేశంలో నిర్ణయించారు. 100 శాతం వీవీప్యాట్లను లెక్కించాలి. ఈవీఎంలపై ఇండియా కూటమి పక్షాలు అనుమానాలు లేవనెత్తాయి. 100 శాతం వీవీప్యాట్లను లెక్కించాలని డిమాండ్ చేశాయి. ఈ విషయంపై ఈసీకి మెమొరాండం ఇచ్చినప్పటికీ సమాధానం లేదని పేర్కొన్నాయి.

# చేనేత స్టాళ్లు, మగ్గాలు దర్శించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము




(మొదటి పేజీ తరువాయి) మాట్లాడారు. అనంతరం రాష్ట్రపతితో చేనేత కార్మికులు మాట్లాడారు. ఆజాది కా అమృత్ వేడుకల్లో భాగంగా తమ డబల్ ఇక్కత్ ప్రదర్శన చేసుకోవాల్సి రావడం అదృష్టమని డబల్ ఇక్కత్ లో నిపుణురాలు, కొండా లక్ష్మణ్ బాపూజీ పురస్కారం గ్రహీత భోగ సరస్వతి అన్నారు. నూలు యార్న్ సరిగ్గా సరైన సమయంలో అందడం లేదన్నారు. యార్న్ డిపో పోచంపల్లిలో ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇక లోక శ్యామ్ కుమార్ మాట్లాడుతూ.. చేనేతకు సంబంధించిన జాతీయ సంస్థ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. మమ్ములను కార్మికులుగా కాకుండా కళాకారులుగా గుర్తించాలని వేడుకొన్నారు. ఇక మరోవైపు కూరపాటి వెంకటేశం మాట్లాడుతూ.. ఇక్కత్ పట్టు చీరల అమ్మకాలకు ప్రచారం కల్పించాలని కోరారు. పోచంపల్లి పట్టు చీరలకు బ్రాండ్ కల్పించాలని రాష్ట్రపతికి విజ్ఞప్తి చేశారు. చేనేత కార్మికులు వినతుల అంతరం రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము మాట్లాడుతూ.. చేనేత పరిశ్రమ గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉపాధి కల్పిస్తుందన్నారు. పోచంపల్లి పట్టు చీరలకు ప్రపంచ గుర్తింపు లభించిందన్నారు. ఎప్పటికప్పుడు కొత్త డిజైన్లు రూపొందించడం అభినందనీయమన్నారు. చేనేత రంగాన్ని ముందుకు తీసుకెళ్తున్న అవార్డు గ్రహీతలందరికీ నా శుభాకాంక్షలు, ధన్యవాదాలన్నారు. చేనేత కళ ఒకరి నుండి మరొకరికి వారసత్వంగా కొనసాగడం, గురు శిష్య బంధాన్ని ఏర్పరచడం అభినందనీ యమన్నారు. చేనేత రంగ అభివృద్ధి కోసం ప్రభుత్వం, అధికారులు మరింత చొరవ చూపాలన్నారు.

# ఆర్థిక ప్రగతిపై ఆస్తుల జాబితా విడుదల చేసిన బీఆర్ఎస్



(మొదటి పేజీ తరువాయి) ఉన్నట్టు సమాచారం. ఆర్థికశాఖ ఉన్నతాధికారులు, వివిధ విభాగాల అధికారులు, ఆర్థిక రంగ నిపుణులు, పలువురు ప్రస్తుత, రిటైర్డ్ ప్రొఫెసర్లు సభ్యులుగా ఉన్నట్టు తెలిసింది. వీరంతా కొన్ని రోజులుగా తొమ్మిదిన్నరేండ్లలో జరిగిన ఆర్థిక లావాదేవీలు, ఆదాయ వ్యయా లు, నిధుల సమీకరణ, కేటాయింపు తదితర అంశాలపై లోతుగా విశ్లేషిస్తున్నారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రభు త్వం తీసుకున్న అప్పులు, కార్పొరేషన్లకు ఇచ్చిన గ్యారెంటీల లెక్కలను ప్రత్యేకంగా తెప్పించుకున్నారు. దీంతోపాటు శాఖల వారీగా సమగ్ర వివరాల నివేదికలు వారి వద్దకు చేరాయి. ఏ ఏడాది.. ఏ పథకం కింద.. ఎంత మేరకు నిధులు మంజూరయ్యాయి? ఎంత వినియోగించారు? ఏవైనా నిధులను మళ్లించారా? వంటి వివరాలపై ఆరా తీశారు. గత ప్రభుత్వాన్ని ఏ విధంగా ఇరుకున పెట్టొచ్చనే కోణంలో తీవ్ర చర్చలు జరిపిన అనంతరం.. ప్రత్యేక నివేదిక తయారు చేసి ప్రభుత్వానికి అందజేసినట్టు తెలిసింది. ఈ శ్వేతపత్రాన్ని ప్రభు త్వం బుధవారం అసెంబ్లీలో విడుదల చేయనున్నది. శ్వేతపత్రాన్ని ఆర్థికమంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టి, వివరాలను తెలియజేస్తారా? లేదా సీఎం రేవంత్‌రెడ్డి సభ ముందు ఉంచుతారా? అనే చర్చ జరుగుతున్నది.

# తప్పుల తడకగా ఆర్థిక శ్వేతపత్రం



(మొదటి పేజీ తరువాయి) అన్నారు. సువిశాలమైన ప్రగతి దారులను నిర్మించిందన్నారు. కొత్త ప్రభుత్వం ఆ దారుల వెంట ముందడుగు వేస్తూ ప్రజలే కేంద్రంగా పనిచేయాలన్నారు. రాజకీయ కక్షల చుట్టూ పరిభ్రమించే వైఖరికి భిన్నంగా.. అభివృద్ధి కక్షలో పరిభ్రమిస్తే వారికి మంచిది.. ప్రజాస్వామ్య వ్యవస్థలకు మంచిదని సూచించారు. కానీ ఈ సభలో ముఖ్యమంత్రి మాట్లాడిన తీరు.. శ్వేతపత్రం తీరును చూస్తుంటే ప్రజలు, ప్రగతి అనే కోణం కన్నా.. రాజకీయ ప్రత్యర్థులపై దాడి, వాస్తవాల వక్రీకరణ కోణమే కనిపిస్తుందన్నారు. ఆర్థిక శ్వేతపత్రం పేజి 5లో కర్ణాటక రాష్ట్రానికి సంబంధించి బడ్జెట్ అంచనా–వ్యయాలకు సంబంధించి కాగ్ రిపోర్టు చూశామని హరీశ్‌రావు తెలిపారు. అందులో బడ్జెట్ అంచనా 2,31,142 కోట్లు ఉంటే.. 2,31,642 కోట్లుగా చూపించారన్నారు. వ్యయాల్లో కూడా 2,61,932 కోట్లు అని చూపించారని.. కాగ్ రిపోర్టు ఆధారంగా 2,54,525 కోట్లు ఉందన్నారు. అంటే.. దాదాపు 7 వేల కోట్ల ఎక్సపెండిచర్ ఎక్కువగా చూపించారని తెలిపారు. మొత్తంగా తప్పుల తడకగా వివరాలు పొందుపరిచారని పేర్కొన్నారు. గత ప్రభుత్వాన్ని బద్నాం చేయాలనే ధోరణి ఇందులో కనిపిస్తుందన్నారు.

# డొనాల్డ్ ట్రంప్‌కు షాక్..

## ఎన్నికల్లో పోటీ చేయకుండా అనర్హత వేటు!



**కొలరాడో,డిసెంబర్ 20 (సమ సమాజం):** అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు భారీ షాక్ తగిలింది. వచ్చే ఏడాది జరగనున్న అధ్యక్ష ఎన్నికల్లో కొలరాడో నుంచి పోటీ చేయకుండా ట్రంప్‌పై ఆ రాష్ట్ర సుప్రీంకోర్టు అనర్హత వేటు వేసింది. ఈ తీర్పు ప్రభావం వచ్చే ఏడాది మార్చి 5న జరిగే కొలరాడో రిపబ్లికన్స్ ప్రైమరీ బ్యాలట్‌పై మాత్రమే కాకుండా నవంబర్ 5న జరిగే సార్వత్రిక ఎన్నికలపై కూడా తీవ్రంగా ఉండనుంది. వచ్చే ఏడాది జరిగే అధ్యక్ష ఎన్నికల్లో పోటీచేయాలని భావిస్తున్న అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్?నకు కోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. అమెరికా రాజ్యాంగం ప్రకారం శ్వేతసౌధం పదవి చేపట్టేందుకు ఆయన అనర్హుడని కొలరాడో సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది. కొలరాడోలో ప్రైమరీ బ్యాలెట్ నుంచి ఆయన పేరు తొలగించింది. అమెరికా చరిత్రలోనే తొలిసారి 14వ సవరణలోని మూడో సెక్షన్ ప్రకారం అధ్యక్ష ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థిని అనర్హుడిగా ప్రకటించారు. అమెరికా అధ్యక్ష పదవి చేపట్టేందుకు ట్రంప్ అనర్హుడని 4-3మెజార్టీతో న్యాయమూర్తులు తీర్పు ఇచ్చారు. తిరుగుబాటు చర్యలకు పాల్పడినవారు రాజ్యాంగ పదవుల్లో ఉండేందుకు అనర్హులని అమెరికా రాజ్యాంగంలో ఓ నిబంధన ఉంది. ఆ నిబంధన ప్రకారమే కొలరాడో సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. ఈ నేపథ్యంలో రిపబ్లికన్ పార్టీ తరపున అధ్యక్ష అభ్యర్థిగా ముందు వరుసలో ఉన్న ట్రంప్ భవిష్యత్?ను అమెరికా సుప్రీంకోర్టు తేల్చనుంది. కొలరాడో కోర్టు తన తీర్పుపై జనవరి 4 లేదా సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చే వరకు స్టే విధించింది. అయితే కొలరాడో కోర్టు తీర్పును సుప్రీంకోర్టులో సవాల్ చేయనున్నట్లు ట్రంప్ న్యాయవాదులు తెలిపారు. కొలరాడో సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నకు రిపబ్లికన్ పార్టీ తరఫున అధ్యక్ష అభ్యర్థిత్వం ఆశిస్తున్న వివేక్ రామస్వామి మద్దతు ప్రకటించారు. కొలరాడో బ్యాలెట్‌లో ట్రంప్ పేరు చేర్చకుంటే తాను కూడా అక్కడి ప్రైమరీ ఎన్నికల బరి నుంచి తప్పుకుంటానని హెచ్చరించారు. అమెరికా క్యాపిటల్ భవనంపై దాడి కేసులో ట్రంప్ ప్రమేయం నేపథ్యంలో అధ్యక్ష పదవికి ఆయన అనర్హుడంటూ కొలరాడో సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన కొన్నిగంటల తర్వాత వివేక్ రామస్వామి ఈ వ్యాఖ్యలు చేశారు. కొలరాడో బ్యాలెట్‌లో ట్రంప్ పేరును తిరిగి చేర్చేందుకు కోర్టు అనుమతివ్వకుంటే ఎన్నికల బరి నుంచి తప్పుకోవాలని రిపబ్లికన్ పార్టీకి చెందిన మిగితా అభ్యర్థులకు వివేక్ సూచించారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ తరపున అభ్యర్థిత్వం కోసం పోటీపడుతున్న భారతీయ అమెరికన్ వివేక్ రామస్వామి ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఇప్పటికే వ్యాపారవేత్తగా రాణిస్తోన్న ఆయన అమెరిగా అధ్యక్ష పీఠంపై కన్నేశారు. తాజాగా ఆయన అదృష్టం అనే పదానికి కొత్త అర్థం చెప్పారు. తన దృష్టిలో లక్ అంటే శ్రమించడమేనని తెలిపారు. ఆ ఫార్ములానే తన జీవితంలో పనిచేసిందని చెప్పారు. ఒక విద్యార్థిగా, వృత్తివ్యాపార జీవితాల్లో అదే తనను ముందుకు నడిపించిందని, ఇప్పుడు దానిని నమ్ముకొనే ముందుకు వెళుతున్నానని అని ఇటీవల ఓ ఇంటర్వ్యూలో వివేక్ తెలిపారు. 'విరాళాల కోసం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం కంటే పిజ్జా అవుట్‌లెట్లలో ప్రజలతో సంభాషించడం మేలని భావిస్తున్నాను. మనం ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రజలతో మమేకం కావడానికి ఇదే సరైన మార్గం. రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిగా నా ఎన్నికపై పూర్తి విశ్వాసం ఉంది' అంటూ తన ప్రచారం గురించి వివేక్? వెల్లడించారు.

# తెలంగాణలో నూతన సంవత్సర వేడుకులకు నిబంధనలు



**హైదరాబాద్, డిసెంబర్ 20 (సమ సమాజం):** మరో పది రోజుల్లో కొత్త ఏడాది పలుకరించబోతుంది. సం బరాలకు ఈవెంట్ మేనేజ్‌మెంట్ సంస్థలు సిద్ధమయ్యాయి. యువతీయువకులను ఆకట్టుకునేం దుకు సరికొత్త థీమ్స్‌తో సామాజిక మాధ్యమాల్లో ప్రకటనలు గుప్పిస్తున్నాయి. గ్రేటర్ పరిధిలో కొన్ని రిసా ర్ట్స్, ఫామ్‌హౌస్‌లు, పబ్‌ల్లో డ్రగ్స్ పార్టీలు ఏర్పాటుచేసి పోలీసులకు చిక్కిన సందర్భాలున్నాయి. ఈ నేపథ్యంలో మూడు పోలీసు కమిషనరేట్లలో యంత్రాంగం అప్రమత్తమైంది. మాదకద్రవ్యాలకు అడ్డుకట్ట వేసేందుకు తనిఖీలు ముమ్మరంచేశాయి. ఈ నెల 31 రాత్రి కొత్త సంవత్సర వేడుకలు నిర్వ హించే హోటళ్లు, పబ్‌లు, స్టార్ హోటళ్లు, క్లబ్బులు, ఈవెంట్ సంస్థలు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని నగర పోలీసు కమిషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఇవి పాటించాల్సిందేః త్రి స్టార్, ఆపై హోటళ్లు, క్లబ్బులు, బార్, రెస్టారెంట్లు/పబ్‌లు 31న అర్ధరాత్రి ఒంటిగంట వరకు మా త్రమే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలి. 10రోజులకు ముందే నగర పోలీసుల, సంబంధిత శాఖల అనుమతులు తీసుకోవాలి. ఉత్సవాల ప్రదేశాల్లో, లోపల/బయటకు వెళ్లే మార్గాల్లో సీసీ టీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలి. సరిపడినంత భద్రతా సిబ్బంది, ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ఏర్పాట్లుండాలి.సాంస్కృతిక కార్యక్రమాల పేరిట అసభ్య, అశ్లీల నృత్యాలు నిర్వహిస్తే చర్యలు తప్పవు. సంగీతం, శబ్దం 45 డెసిబుల్స్ మించకూడదు. బాణసంచా, పేలుడు పదార్థాలకు అనుమతి లేదు. వేడుకల్లో నిషేధిత మాదకద్రవ్యాలను అనుమతించే నిర్వాహకులపై చర్యలు తీసుకుంటాం.మోతాదు మించితే కేసు వాహనాలు నడిపేప్పుడు రక్తంలో మద్యం నిర్ణీత మోతాదు మించితే కేసు నమోదు చేస్తారు. రూ.10,000 జరిమానా/6నెలల జైలుశిక్ష విధించవచ్చు. సురక్షితంగా ఇల్లు చేరేందుకు 'డిజైన్డ్ డ్రైవర్ ఫర్ ఏ డే' సహాయకులను ఉపయోగించుకోవాలి. అన్ని నిబంధనలను ఈవెంట్ నిర్వాహకులు ప్రధాన ద్వారం వద్ద ప్రదర్శించాలని సీపీ స్పష్టంచేశాం

# భారీగా పడిపోయిన ఉల్లి ధర

## సగానికి పడిపోయిన ఉల్లి ధరలు

**న్యూఢిల్లీ, డిసెంబర్ 20 (సమ సమాజం):** పెరుగుతున్న ఉల్లి ధరలను నియంత్రించేందుకు మోడీ ప్రభుత్వం తీసుకున్న చర్యలు సఫలమయ్యాయి. ఉల్లి ఎగుమతులపై నిషేధం తర్వాత 2 వారాల లోపే ఉల్లి ధరలు సగానికి పడిపోయాయి. డిసెంబర్ 7న ఉల్లి ఎగుమతిపై మోడీ ప్రభుత్వం నిషేధం విధించింది. దీని తర్వాత హెూల్‌సేల్ మార్కెట్‌లలో ఉల్లి ధరలు దాదాపు 50శాతం పడిపోయాయి. రానున్న వారాల్లో ధరలు స్థిరంగా ఉంటాయని లేదా స్వల్పంగా తగ్గుతాయని వ్యాపారులు తెలిపారు. లాసల్‌గావ్ AMPC వద్ద ఉల్లి సగటు హెూల్‌సేల్ ధర కిలోకు రూ. 20-21కి పెరిగింది. ఎగుమతి నిషేధం విధించబడటానికి ముందు ఇది కిలోకు రూ. 39-40గా ఉండేది. డిసెంబర్ 7 నుంచి ఉల్లి ధరలు తగ్గుతూ వస్తున్నాయి. దీంతో వినియోగదారులకు ఊరట లభించగా, రైతులు మాత్రం ఆందోళన చెందుతున్నారు. ఉల్లి ఎగుమతి నిషేధం తర్వాత లాసల్‌గావ్, నాసిక్ జిల్లాల్లోని 17 మార్కెట్ కమిటీలలో ఉల్లి ధర తగ్గడం ప్రారంభమైంది. ఉల్లి ధర క్వింటాల్‌కు రూ.3 వేల నుంచి రూ.1500కి తగ్గింది. అసలు ధర కూడా భరించలేని స్థాయిలో ఉల్లి ధరలు పడిపోతున్నాయి. అందుకే నాసిక్ జిల్లా రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ధరలు పడిపోవడంతో రైతులు ఉల్లిని ఉచితంగా పంపిణీ



చేస్తున్న వీడియోలు చాలా వైరల్ అయ్యాయి. ఒక నెల క్రితం కిలో ఉల్లి ధర రూ.35 కంటే ఎక్కువగా ఉంది. ఇప్పుడు హెూల్‌సేల్ మార్కెట్‌లో కిలో రూ.20 కంటే తక్కువగా ఉంది. నాసిక్ జిల్లా రైతుల ప్రకారం.. ఉల్లి ధరలు బాగా పడిపోవడంతో రూ. 150 నుండి 200 కోట్ల వరకు నష్టం వాటిల్లింది. ఇదే సమయంలో వ్యాపారులు, మార్కెట్ కమిటీలు కూడా భారీగా నష్టపోయాయి. లాసల్‌గావ్ ఎపిఎంసి మార్కెట్‌లో వించూర్, నిఫాద్, యోలా ఇతర మార్కెట్‌లో రోజువారీ వినియోగం 40,000 క్వింటాళ్లు కాగా, నాసిక్ జిల్లాలోని అన్ని మార్కెట్ కమిటీలలో మొత్తం 1.5 లక్షల క్వింటాళ్ల ఉల్లి నిల్వ ఉంది. ఒక్క లాసల్‌గావ్‌లోనే రైతులు ప్రతిరోజూ దాదాపు రూ.6 నుండి రూ.7 కోట్ల వరకు నష్టపోతున్నారు.

# బిగ్ బాస్ సీజన్ 7 విన్నర్

## పల్లవి ప్రశాంత్ పోలీసులు అరెస్ట్



**హైదరాబాద్, డిసెంబర్ 20 (సమ సమాజం):** బిగ్ బాస్ సీజన్ 7 విన్నర్ పల్లవి ప్రశాంత్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. అన్నపూర్ణ స్టూడియో వద్ద అల్లర్ల కేసులో పల్లవి ప్రశాంత్ ఏ1గా ఉన్నాడు. గజ్వేల్ మండలం కొల్గూరులో బిగ్ బాస్ విజేత పల్లవి ప్రశాంత్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు ప్రశాంత్‌ను అక్కడి నుంచి హైదరాబాద్‌కు తరలిస్తున్నట్లు తెలుస్తోంది. బిగ్ బాస్ సీజన్ 7 ÷నైల్ తరువాత ఫ్యాన్స్ వార్ నడిచింది. కొందరు ఫ్యాన్స్ ఆర్టీసీ బస్సులపై రాళ్లతో దాడి చేసి ధ్వంసం చేశారు. దాంతో పల్లవి ప్రశాంత్‌పై మొత్తం 9 సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో ఇప్పటికే పోలీసులు ఇద్దరిని అరెస్టు చేశారు. ప్రశాంత్ సోదరుడు రఘురాజ్‌ను కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బిగ్ బాస్ రియాలిటీ షో వల్ల ఇప్పటివరకు ఎన్నో ఫ్యాన్ వార్స్ జరిగాయి. ఒక్కొక్కసారి ఆ ఫ్యాన్ వార్స్ లిమిట్స్ దాటాయి కూడా. కానీ బిగ్ బాస్ సీజన్ 7 విషయంలో మాత్రం పలువురు ఫ్యాన్స్ విచక్షణ కోల్పోయి కంటెస్టెంట్స్‌పై దాడిచేశారు. అమర్‌దీప్, అశ్విని, గీతూ కార్లను ధ్వంసం చేయడంతో పాట ఆర్టీసీ బస్సులు, పోలీస్ కారుపై కూడా దాడి చేయడంతో పోలీసులు సుమోటోగా కేసు నమోదు చేసుకున్నారు. కేసు నమోదు అయినప్పటి నుండి పల్లవి ప్రశాంత్‌ను వెతుకుతున్నామని, కానీ తను పరారీలో ఉన్నాడని పోలీసులు వెల్లడించినట్టుగా వార్తలు వచ్చాయి. కానీ అవన్నీ తప్పుడు ప్రచారాలు అని పల్లవి ప్రశాంత్.. ఒక వీడియో విడుదల చేసి క్లారిటీ ఇచ్చారు. ఆ వీడియో విడుదల చేసిన కొన్ని గంటల్లోనే పోలీసులు తనను అరెస్ట్ చేశారు. ఇప్పటికే పలువురు ప్రముఖులు.. కంటెస్టెంట్స్‌పై జరిగిన దాడి ఘటనపై స్పందించారు. సీపీఐ నారాయణ ఈ విషయంపై స్పందిస్తూ.. పల్లవి ప్రశాంత్‌ను తన ఆఫీసుకు రమ్మని, పోలీసులు తనను అరెస్ట్ చేయకుండా చూసుకుంటానని హామీ ఇచ్చారు. కానీ అంతలోపే అరెస్ట్ జరిగిపోయింది. బిగ్ బాస్ మ్యానేజ్‌మెంట్ నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల ఇలా జరిగిందని.. అందుకే బిగ్ బాస్ నిర్వహకులపై, నాగార్జునపై కేసు నమోదు చేయాలని, పల్లవి ప్రశాంత్‌పై కేసు నమోదు చేసి, తనను అరెస్ట్ చేయడం అన్యాయమని ఇప్పటికే పలువురు అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. బిగ్ బాస్ అనే రియాలిటీ షో సమాజంపై చెడు ప్రభావం చూపిస్తుందని ఎంతోమంది సామాజిక కార్యకర్తలు దీని బ్యాన్ కోసం ఎదురుచూస్తున్నారు. ఇక బిగ్ బాస్ సీజన్ 7 ÷నైల్స్‌లో జరిగిన రచ్చ వల్ల మరోసారి ఈ రియాలిటీ షో బ్యాన్ గురించి పలువురు ఫిర్యాదు చేయడం మొదలుపెట్టారు. అందులో హైకోర్ట్ న్యాయవాది అరుణ్ కూడా ఒకరు. బిగ్ బాస్ రియాలిటీ షోను బ్యాన్ చేయాలంటూ అరుణ్.. మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేశారు.

# ఆర్థికస్థితిని ప్రజలకు వివరించి ముందుకు సాగుతాం

రాష్ట్ర ప్రజలను కాపాడే బాధ్యతను తీసుకుంటాం

హామీల అమలుకు వెనకాడేది లేదన్న భట్టి



**హైదరాబాద్, డిసెంబర్ 20 (సమ సమాజం):** తెలంగాణ ఆర్థిక పరిస్థితిని అసెంబ్లీ ద్వారా ప్రజల ముందుంచి..ఎలా ముందుకు సాగాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ సంకల్పమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. అలాగే ఇచ్చిన హామీలను కూడా అమలు చేసే బాధ్యత, రాష్ట్ర ప్రజలను కాపాడుకునే బాధ్యత తమదని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క శ్వేత పత్రం విడుదల చేసిన అనంతరం పలవురు సభ్యులు చేసిన సూచనలను పరిగణనలోకి తీసుకుని ...భట్టి మాట్లాడుతూ.. రోజువారీ ఖర్చులకు కూడా అప్పులు తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఉందన్నారు. పదేళ్లలో రాష్ట్రం దివాలా తీసిందన్నారు. ఆర్థిక అరాచకత్వాన్ని ప్రజలకు చెప్పాల్సిన భాధ్యత తమపై ఉందన్నారు. తెలంగాణ బడ్జెట్‌కు.. వాస్తవ వ్యయానికి 20 శాతం అంతరం ఉందని, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల సంక్షేమ బ్జడెట్ అంచనాలకు.. వాస్తవ వ్యయాల మధ్య భారీ తేడా ఉంది. 2014- 15 లో అప్పు 72,658 కోట్లు . ప్రస్తుతం రూ.6,71,757 కోట్లకు అప్పు పెరిగింది. పదేళ్లలో ఖర్చు చేసిన నిధులకు అనుగుణంగా ఆస్తులు సృష్టించబడలేదు. రుణాలకు వడ్డీ చెల్లింపుల భారం రెవెన్యూ రాబడిలో 34 శాతానికి పెరిగింది. రెవెన్యూ రాబడిలో మరో 35శాతం ఉద్యోగుల జీతాలు పెన్షన్లకు వెళ్ళింది. దీంతో పేద వర్గాల సంక్షేమ కార్యక్రమాలకు ఆర్థిక వెసులుబాటు తగ్గింది. 2014లో 100 రోజులకు సరిపడా బ్యాలెన్స్ ఉండేది. ప్రస్తుత పరిస్థితి పది రోజులకు తగ్గింది. విద్య వైద్య రంగాలకు సరైన నిధులు ఖర్చు చేయలేకపోయింది. రోజువారి ఖర్చులకు కూడా ఆర్బీఐపై ఆధారపడాల్సిన పరిస్థితి వచ్చింది. 2014లో మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణ ఇప్పుడు అప్పుల ఊబిలో కూరుకుపోయింది. బ్జడెటేతర రుణాలు పెరగడమే ఈ పరిస్థితికి కారణం అని పేర్కొన్నారు. ఇక తాము 6 గ్యారంటీలను అమలు చేయడానికి కృత నిశ్చయంతో ఉన్నామని భట్టి తెలిపారు. అందుకే ఆర్థిక పరిస్థితిపై శ్వేత పత్రం విడుదల చేశామన్నారు.

# కెసిఆర్ పదేళ్ల పాలనలో ఆర్థిక విధ్వంసం

## అప్పులకుప్పగా తెలంగాణ రాష్ట్రం

జీతాలు, పెన్షన్లు ఇవ్వలేని దుర్భర పరిస్థితి

కాళేశ్వరంతో ప్రజలపై రుణాల మోత

ఇచ్చిన హామీలను నెరవేర్చని ఘనులు

ఇవన్నీ తెలియచేయడానికే శ్వేతపత్రం

అసెంబ్లీలో సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి



**హైదరాబాద్, డిసెంబర్ 20 (సమ సమాజం):** గత పదేళ్ల కాలంలో అప్పులు చేసి రాష్ట్రాన్ని దివాళా తీసిన సంగతి మరచిపోయి సత్యహరిశ్చంద్రుల్లా మాట్లాడం సరికాదని సిఎం రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. వాస్తవ పరిస్థితులను తెలియచెప్పినప్పుడు వాటిని అంగీకరించి, ఎలా ముందుకు వెళతామో సలహాలు ఇవ్వకుండా మాట్లాడడం ఎంతవరకు సమంజసమని అన్నారు. అసెంబ్లీలో ఆర్థికస్థితిపై విడుదలైన శ్వేతపత్రంపై చర్చ సందర్భంగా బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు చేసిన వ్యాఖ్యలపై సిఎం రేవంత్ రెడ్డి స్పందించారు. తాము విడుదల చేసిన శ్వేతపత్రం ఎవరినో కించపరచడానికో, అవమానించడానికో కాదని.. ప్రజలకు మంచి చేయాలన్న ఉద్దేశంతోనే విడుదల చేశామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. గత ప్రభుత్వం తన పదేళ్ల పాలనలో తీసుకున్న నిర్ణయాలను ప్రజల ముందు పెట్టామన్నారు. ఆర్‌బీఐ, కాగ్ నుంచి సమాచారం తీసుకున్నామని.. అవసరమైన చోట వాటి నివేదికల్ని కూడా శ్వేతపత్రంలో ప్రస్తావించామని ఆయన క్లారిటీ ఇచ్చారు. రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం సృష్టించారని.. ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా బీఆర్ఎస్ నెరవేర్చలేదని తూర్పారపట్టారు. లక్ష ఎకరాలకు నీళ్లు ఇస్తామని అన్నారని, ప్రతి నియోజకవర్గంలో వంద పడకల ఆసుపత్రి కడతామని మాటిచ్చారని.. కానీ ఆ హామీలేవీ పూర్తి చేయలేదని దుయ్యబట్టారు. నిజాలు చెబితే పరువు పోతుందని అంటున్నారని.. కానీ ఊరికే ఉంటే ప్రజల ప్రాణాలు పోయే పరిస్థితి ఉందని.. అందుకే వాస్తవాలను ప్రజలకు వివరిస్తున్నామని రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. అర్హులైన వారికి సంక్షేమం అందించి, తెలంగాణను దేశంలోనే బలమైన రాష్ట్రంగా నిలబెట్టడమే తమ లక్ష్యమని చెప్పారు. ఈ శ్వేతపత్రం తాము ప్రకటించిన గ్యారెంటీలను ఎగ్గొట్టడానికి కాదని.. వాస్తవ పరిస్థితిని ప్రజలకు వివరించేందుకే అని తెలియజేశారు. ఆర్థిక శాఖ కార్యదర్శి సంతకం పెట్టి ఇచ్చిందే ఈ నివేదిక అని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వానికి అధికారం అప్పగించే నాటికి రిజర్వ్ బ్యాంకు వద్ద మన నిధుల నిల్వలు సగటున 303 రోజులు ఉండేవని.. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక సగటున ఇందులో సగం రోజులు కూడా లేవని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. వాస్తవాలు దాచి గొప్పలు చెప్పుకోవడం వల్లే.. ఇప్పుడు జీతాలు ఇవ్వలేని పరిస్థితి నెలకొందని, రోజూ అప్పు కావాలని వాళ్ల దగ్గర నిలబడాల్సి వస్తోందని చెప్పారు. రాష్ట్రానికి రావాల్సిన నిధుల కోసం ప్రధానిని కలిసేందుకు తాను కిషన్ రెడ్డికి ఫోన్ చేశానన్నారు. స్వార్థ రాజాకీయాల కోసం కాకుండా ప్రజల కోసమే తాము ఆలోచిస్తున్నామన్నారు. తమ ప్రభుత్వంలో ఏకపక్ష నిర్ణయాలు ఉండవని.. ప్రతి నిర్ణయానికి ముందు అఖిలపక్షం సలహాలు, సూచనలు తీసుకుంటామని అన్నారు. వాస్తవాలు కఠోరంగా ఉన్నప్పుడు వాటిని అంగీకరించాలని సూచించారు. చివరికి మన కుటుంబ సభ్యులు తప్పు చేసినా.. ఆ తప్పుని అంగీకరించాల్సిందేనని అన్నారు. కాళేశ్వరం పేరుతో బీఆర్ఎస్ నేతలు లక్షల కోట్లు దుర్వినియోగం చేశారని, అబద్దాలతో వాస్తవాలను కప్పిపుచ్చే ప్రయత్నం చేశారని, ఇప్పుడేమో సత్యహరిశ్చంద్రుల్లా మాట్లాడుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ సృష్టించిన సంపదను తనఖా పెట్టి, బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పులు తెచ్చిందని ఆరోపించారు. కాంగ్రెస్ కూడబెట్టిన రూ.4,972 కోట్ల విద్యుత్ శాఖ ఆస్తులను బీఆర్ఎస్ తనఖా పెట్టిందన్నారు. గత ప్రభుత్వం పదేళ్లలో రూ.13 లక్షల 72 వేల కోట్లు ఖర్చు చేసిందన్నారు. ఇంత ఖర్చు చేసినా ప్రజలు చేసిందేమీ లేదని, పేదలకు డబుల్ బెడ్రూంలు, దళితులకు మూడెకరాలు భూమి ఇవ్వలేదన్నారు. ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు, మధ్యాహ్న భోజన కార్మికులకు జీతాలు ఇవ్వలేదన్న ఆయన.. రాజీవ్ ఆరోగ్యశ్రీ నిధులు కూడా విడుదల చేయని పరిస్థితి నెలకొందన్నారు. సెక్రటేరియట్‌లో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు జీతాలు ఇవ్వని పరిస్థితి ఉందన్నారు. ప్రతీ నెలా మొదటి తారీఖున రావాల్సిన ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇవ్వని దుస్థితి ఏర్పడిందని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. తాను పెద్దకొడుకునని చెప్పుకున్న ఆ పెద్దమనిషి.. ఆసరా పెన్షన్లు ఇవ్వని పరిస్థితికి తీసుకొచ్చారని విమర్శించారు. నాలుగు నెలల ముందే వైన్స్ టెండర్లు వేసి ఉన్నదంతా దోచుకున్నారని ఆరోపించారు.

**Edited, Printed, Published & owned by *GOSUKONDA PRUDHVIRAJU***, Published From, Flot n.o. 6 W.P, Sriramanuja nagar colony, Munganoor, Abdullapurmet, Rangareddy- 501511, TELANGANA,
**Printed at *Panidhar PUBLICATIONS.*** Flot n.o. 6 W.P, Sriramanuja nagar colony, Munganoor, Abdullapurmet, Rangareddy- 501511, ***Editor: GOSUKONDA PRUDHVIRAJU***,
RNI.TELTEL/2016/ 73311, Cell:8464816456 Email: samasamajamdaily@gmail.com, Website: www.samasamajam.in